11th YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 46 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప గురువారం 23 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 46 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA THU 23 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# అమరావతికి రూ.100 కోట్ల విరాళం

## ప్రపంచ స్థాయి గ్రంథాలయంనిర్మించనున్న శోభా గ్రూప్

- అమరావతి అభివృద్ధికి దుబాయ్ సంస్థ శోభా రియాల్టీ భారీ విరాళం
- ప్రపంచ స్థాయి లైబ్రరీ నిర్మాణం కోసం రూ.100 కోట్లు కేటాయింపు
- సీఎం చంద్రబాబు దుబాయ్ పర్యటనలో కీలక ప్రకటన
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని శోభా గ్రూప్‌కు ముఖ్యమంత్రి ఆహ్వానం
- అమరావతిని అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు వెల్లడి




**పెన్ పవర్ డెస్క్:**ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి భారీ ఊతం లభించింది. దుబాయ్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ దిగ్గజం శోభా రియాల్టీ గ్రూప్, అమరావతిలో ప్రపంచ స్థాయి గ్రంథాలయం (లైబ్రరీ) నిర్మాణానికి రూ.100 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించింది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు చేపట్టిన దుబాయ్ పర్యటనలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది.దుబాయ్‌లో శోభా రియాల్టీ గ్రూప్ ఛైర్మన్ రవి మేనన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రవి మేనన్ మాట్లాడుతూ.. అమరావతిలో గ్లోబల్ ప్రమాణాలతో ఒక స్టేట్ లైబ్రరీని ఏర్పాటు చేసేందుకు తమ సంస్థ తరపున ఈ విరాళాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. శోభా గ్రూప్ తీసుకున్న ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. అమరావతిని ప్రపంచంలోని ఉత్తమ నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్న తన ఆశయానికి ఈ విరాళం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులకు గల అపార అవకాశాలను చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించేందుకు ఏపీకి రావాలని రవి మేనన్‌ను ఆయన ఆహ్వానించారు. అమరావతిని ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తున్నామని, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీ, విశాఖపట్నంలోని గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రాజెక్టులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు.

అమరావతి, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్లు, పోర్టు ఆధారిత అభివృద్ధి జోన్లలో టౌన్‌షిప్‌లు, లగ్జరీ హోటళ్లు, ఐటీ పార్కులు, మాల్స్, కన్వెన్షన్ సెంటర్లు, ప్రీమియం హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టవచ్చని సూచించారు.

శోభా గ్రూప్ తమ ఆదాయంలో 50 శాతం సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయించడాన్ని చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం పీ4 నమూనాతో "జీరో పావర్టీ మిషన్" అమలు చేస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ దుబాయ్, ఒమన్,

వివరాలు 2లో..



# స్పోర్ట్స్ హబ్ దిశగా ఏపీ..

## ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ సంస్థతో మంత్రి లోకేశ్ భేటీ

- బ్రిస్బేన్‌లో పాపులస్ సంస్థ ప్రతినిధులతో మంత్రి నారా లోకేశ్ భేటీ
- ఏపీని స్పోర్ట్స్ హబ్‌గా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్న లోకేశ్
- ప్రపంచ ప్రఖ్యాత స్టేడియాల నిర్మాణంలో పాపులస్ సంస్థకు ప్రత్యేక గుర్తింపు
- అత్యాధునిక క్రీడా సౌకర్యాల కల్పనకు సహకరించాలని విజ్ఞప్తి
- పర్యావరణహిత, కమ్యూనిటీ క్రీడా సముదాయాల డిజైన్లు అందించాలని కోరిక
- పర్యాటకం, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా ప్రణాళికలు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌ను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో ప్రపంచ ప్రఖ్యాత ఆర్కిటెక్చర్ సంస్థ 'పాపులస్' ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన క్రీడా మైదానాలకు రూపకల్పన చేసిన ఈ సంస్థ సహకారంతో ఏపీలో అంతర్జాతీయ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.పాపులస్ సంస్థ సీనియర్ ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్ షాన్ గల్లఘర్, ఆసియా పసిఫిక్ బిజినెస్

వివరాలు 2లో..

### మా నాన్న రాజకీయ జీవితం

# చివరి దశలో ఉంది.. వారసుడు ఎవరంటే

## సిద్ధరామయ్య కుమారుడి సంచలన వ్యాఖ్యలు



- బెళగావిలో జరిగిన ఒక కార్యక్రమంలో యతీంద్ర వ్యాఖ్యలు
- బలమైన, ప్రగతిశీల భావజాలం ఉన్న నాయకుడు ఇప్పుడు అవసరమని వ్యాఖ్య
- ఆ లక్షణాలు సతీశ్ ఝార్కిహోళిలో ఉన్నాయన్న యతీంద్ర

**పెన్ పవర్ డెస్క్:**కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీ యాంశంగా మారాయి. తన తండ్రి రాజకీయ జీవితం చివరి దశలో ఉందని

వివరాలు 2లో..

# దేశానికి పొలిటికల్ ఇస్లాం పెను ప్రమాదం



- శివాజీ, గురుగోవింద్ సింగ్, మహారాణి ప్రతాప్ పొలిటికల్ ఇస్లాంపై పోరాడారన్న యోగి
- పొలిటికల్ ఇస్లాం ద్వారా దేశాన్ని విడగొట్టే శక్తులను ఉపయోగించుకుంటున్నారని వ్యాఖ్య
- యూపీలో హలాల్ సర్టిఫికెట్‌ను జారీ చేశామని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**భారతదేశానికి పొలిటికల్ ఇస్లాం పెను ప్రమాదమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హెచ్చరించారు. ఈ ముప్పుతో మన పూర్వీకులు పోరాడారని, అయితే దాని గురించి అంతగా చర్చ జరగలేదని ఆయన అన్నారు. చరిత్రలో బ్రిటిష్, ఫ్రెంచ్ వలసదారుల

వివరాలు 2లో..

### భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం..

# రష్యా చమురుకు బ్రేక్?

- భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారుకు రంగం సిద్ధం
- భారత ఉత్పత్తులపై 50 శాతం నుంచి 15 శాతానికి సుంకాలు తగ్గించే అవకాశం
- ఇంధనం, వ్యవసాయ రంగాలే ఈ ఒప్పందంలో కీలకం
- రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ దిగుమతులు తగ్గించుకోనున్న భారత్
- ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఫోన్‌లో కీలక చర్చలు

వివరాలు 2లో..



### భారత కార్మికులకు భారీ ఊరట..

# కఫాలా విధానాన్ని రద్దు చేసిన సౌదీ అరేబియా

- లక్షలాది విదేశీ కార్మికులకు లభించనున్న స్వేచ్ఛ
- సుమారు 25 లక్షల మంది భారతీయులకు భారీ ఊరట
- 'విజన్ 2030'లో భాగంగా యువరాజు సంచలన సంస్కరణ
- కార్మికుల పాస్‌పోర్టులు లాక్కోవడం, వేధించడంపై ఉక్కుపాదం
- ఇకపై ఉద్యోగం మారేందుకు, దేశం విడిచి వెళ్లేందుకు కార్మికులకు స్వేచ్ఛ

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**సౌదీ అరేబియాలో దశాబ్దాలుగా విదేశీ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కఫాలా కార్మిక స్పాన్సర్‌షిప్ విధా నాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఐదు దశాబ్దాల క్రితం అమల్లోకి



### ఏపీకి వాయుగుండం

# ముప్పు...

## అతి భారీ వర్షాల నేపథ్యంలో హోంమంత్రి అనిత కీలక హెచ్చరిక



- వాయుగుండంగా మారనున్న తీవ్ర అల్పపీడనం
- దక్షిణ కోస్తా, రాయలసీమకు అతి భారీ వర్షాల హెచ్చరిక
- అధికారులతో హోంమంత్రి వంగలపూడి అనిత ఉన్నతస్థాయి సమీక్ష
- సిద్ధంగా ఉండాలని ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలకు ఆదేశాలు
- ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ప్రజలకు సూచన

వివరాలు 2లో..

# భారీ వర్షాలతో తమిళనాడు అతలాకుతలం.. ఇద్దరు మహిళలు మృతి..

- బంగాళాఖాతంలో అల్పపీడనం.. తమిళనాడు, దక్షిణ ఏపీకి రెడ్ అలర్ట్
- కడలూరులో భారీ వర్షాలకు ఇల్లు కూలి ఇద్దరు మహిళల మృతి
- సహాయక చర్యలపై సీఎం స్టాలిన్ సమీక్ష, ప్రత్యేక అధికారుల నియామకం

**పెన్ పవర్ డెస్క్:**తమిళనాడును భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. కడలూరు జిల్లాలో కుండపోత వానకు ఓ నివాసం కూలిపోవడంతో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రాబోయే 24 గంటల్లో తీరం దాటే అవకాశం ఉండటంతో తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా జిల్లాల్లోనూ అత్యంత భారీ

వివరాలు 2లో..





# పాక్‌లో ధరల మంట.. కిలో టమాటా రూ. 600, అల్లం రూ. 750!

- పాకిస్థాన్‌లో ఆకాశాన్నంటిన టమాటా ధర
- రావల్పిండిలో కిలో టమాటా 600 రూపాయలు
- అల్లం రూ. 750, బఠాణీలు రూ. 500కి చేరిక
- ఆఫ్ఘనిస్థాన్‌తో సరిహద్దు ఉద్రిక్తతలే కారణం
- ధరల ధాటికి టమాటాలు అమ్మడం మానేసిన చిరు వ్యాపారులు

**పెన్ పవర్ డెస్క్:**పొరుగు దేశం పాకిస్థాన్‌లో కూరగాయల ధరలు ఆకాశాన్నం టుతున్నాయి. ఆఫ్ఘనిస్థాన్‌తో సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా నిత్యావసరాల ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నా యి. ముఖ్యంగా రావల్పిండి నగరంలో కిలో టమాటా ధర ఏకంగా 600 రూపాయలకు

వివరాలు 2లో..

### త్వరలోనే రాజయ్యపేటకు

# జగన్ వస్తారు

- బల్క్ డ్రగ్ పార్క్ వద్దంటూ రాజయ్యపేట మత్స్యకారుల ఆందోళన
- తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేస్తామని బొత్స హామీ
- హోంమంత్రి అనిత రాజకీయాల నుంచి తప్పుకోవాలని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు ప్రతిపాదనతో అట్టుడుకుతున్న అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పార్కును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుండగా,

వివరాలు 2లో..

### జీవికా దీదీలకు నెలకు రూ.30 వేలు..

# తేజస్వి యాదవ్ భారీ హామీ

- బీహార్ ఎన్నికల వేళ ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కీలక హామీ
- వారి ఉద్యోగాల పర్మినెంట్‌తో పాటు రుణమాఫీ చేస్తామని ప్రకటన
- వడ్డీ లేని రుణాలు, రూ.5 లక్షల బీమా కల్పిస్తామన్న తేజస్వి

**పెన్ పవర్ డెస్క్:**బీహార్ ఎన్నికల రాజకీ యాలు వేడెక్కు తున్న తరుణంలో, మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఒక భారీ హామీని ప్రకటిం చారు. రాష్ట్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే, స్వయం సహాయక బృందాల్లో పనిచేస్తున్న 'జీవికా దీదీ'

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# పెట్టుబడి వేటలో లోకేష్

ఏపీ ప్రభుత్వం దూకుడు పెంచింది. పెట్టుబడుల వేటలో పడింది. ఒకవైపు మంత్రి నారా లోకేష్ ఇప్పటికే ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నారు. సీఎం చంద్రబాబు నవంబర్ మొదటి వారంలో లండన్ పర్యటనకు వెళ్ళనున్నారు. అయితే తాజాగా ఈరోజు గల్ఫ్ దేశాల పర్యటనకు బయలుదేరనున్నారు చంద్రబాబు. దుబాయ్, అబుదాబి, యూఏఈ లో పర్యటించనున్నారు. వచ్చే నెలలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరగనుంది. పారిశ్రామికవేత్తల కోసం ఆయన పర్యటన కొనసాగునుంది. స్వయంగా ఆదేశాలకు వెళ్లి పారిశ్రామికవేత్తలతో రోడ్ షో నిర్వహించనున్నారు. పెట్టుబడులను ఆహ్వానించనున్నారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూల వాతావరణాన్ని వారికి వివరించనున్నారు.

ప్రధానంగా ఏపీలో రియల్ ఎస్టేట్, భవన నిర్మాణం, లాజిస్టిక్స్, రవాణా, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్నారు. వివిధ దేశాల నుంచి పెట్టుబడుదారులను ఆకర్షించి.. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి బాటలు వేయాలని భావిస్తున్నారు. సీఎం చంద్రబాబు వెంట మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి వెళ్ళనున్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులను సైతం తీసుకెళ్లనున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను పారిశ్రామికవేత్తలకు వీరంతా వివరించనున్నారువచ్చే నెలలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరగనుంది. ప్రపంచ దిగ్గజ సంస్థలు కూడా వచ్చే అవకాశం ఉంది. ఏపీ ప్రభుత్వం వారితో కీలక ఒప్పందాలు చేసుకునే పరిస్థితి ఉంది. అందుకే ఇప్పుడు భారీగా పెట్టుబడులు వచ్చే వీలుగా సీఎం చంద్రబాబు గల్ఫ్ పర్యటనకు వెళ్తున్నారు. అక్కడ ఉండే ఎన్నారై, ప్రవాసాంధ్రులను సైతం కలవనున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టించే వీలుగా వారిని ఒప్పించనున్నారు. మరోవైపు నవంబర్ రెండు నుంచి ఐదు వరకు లండన్ పర్యటనకు వెళ్తున్నారు చంద్రబాబు. అది కూడా పెట్టుబడుల సాధనే లక్ష్యంగా కొనసాగనుంది. ఏపీ అభివృద్ధికి పరిశ్రమల రాక అనేది కీలకం అని భావిస్తున్న కూటమి ప్రభుత్వం.. విశాఖ పెట్టుబడుల సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గతంలో సీఎం చంద్రబాబు సింగపూర్, దావోస్ లలో పర్యటించి పెట్టుబడుదారులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఇప్పుడు మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా, సీఎం చంద్రబాబు గల్ఫ్ దేశాల పర్యటన ఒకే సమయంలో జరుగుతుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తాయని మాత్రం ఒక అంచనా ఉంది.

# దేశానికి పొలిటికల్ ఇస్లాం పెను ప్రమాదం

- మొదటి పేజి తరువాయి

ప్రస్తావన ఉన్నప్పటికీ, పొలిటికల్ ఇస్లాంపై ప్రస్తావన చాలా తక్కువగా వచ్చిందని అన్నారు. గోరఖ్‌పూర్‌లో జరుగుతున్న ఆరెస్సెస్ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ, గురుగోవింద్ సింగ్, మహారాణా ప్రతాప్, మహారాణా సంగా వంటి వీరులు పొలిటికల్ ఇస్లాంపై పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ చరిత్రను ఎవరూ పెద్దగా పట్టించుకోలేదని అన్నారు. పొలిటికల్ ఇస్లాం ద్వారా దేశాన్ని విడగొట్టేందుకు చాంగూర్ బాబా వంటి శక్తులను ఉపయోగించుకుంటారని, అలాంటి శక్తుల నుంచి రక్షించేందుకు సమాజాన్ని ఏకం చేసే కృషిని ఆరెస్సెస్ కొనసాగిస్తోందని అన్నారు. మతమార్పిడులకు సిద్ధపడేవారికి కులం ఆధారంగా చాంగూర్ బాబా డబ్బులు ఆఫర్ చేసేవారిని ఆదిత్యనాథ్ తెలిపారు. ఈ డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయో ఎవరికీ తెలియదని అన్నారు. ఎక్కడో విదేశాల నుంచి రావడం లేదని, మీ నుంచే వస్తున్నాయని ప్రజలను ఉద్దేశించి అన్నారు. మీరు ఏదైనా వస్తువులు కొన్నప్పుడు దానిపై హలాల్ సర్టిఫికెట్ ఉందో లేదో చూసుకోవాలని అన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో హలాల్ సర్టిఫికెట్‌ను జారీ చేశామని అన్నారు. ఆశ్చర్యకరమేమంటే హలాల్ సర్టిఫికెట్ ఉన్న వస్తువుల్లో సబ్బులు, దుస్తులు, అగ్గిపెట్టెలు ఉన్నాయని అన్నారు. కేంద్రం నుంచి లేదా రాష్ట్రం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే హలాల్ సర్టిఫికేషన్ పేరుతో రూ. 25,000 కోట్లు పోగు చేశారని ఆరోపించారు. ఈ డబ్బును ఉగ్రవాదం, లవ్ జిహాద్, మతమార్పిడులకు ఖర్చు చేస్తుంటారని యోగి ఆరోపించారు. ఏదైనా వస్తువు కొనేటప్పుడు ఎవరు తయారు చేశారో చూసుకోవాలని అన్నారు.

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం.. రష్యా చమురుకు బ్రేక్?

భారత్, అమెరికా మధ్య చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఒప్పందం కార్యరూపం దాల్చితే భారత ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న సుంకాలను 50 శాతం నుంచి 15-16 శాతానికి తగ్గించే అవకాశం ఉందని 'మింట్' పత్రిక ఒక కథనాన్ని ప్రచురించింది. అయితే, ఇంధనం, వ్యవసాయ రంగాలే కీలకంగా ఉన్న ఈ ఒప్పందంలో భాగంగా భారత్.. రష్యా నుంచి ముడి చమురు దిగుమతులను క్రమంగా తగ్గించుకోవాల్సి ఉంటుందని తెలుస్తోంది.

ఈ పరిణామాల మధ్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం ఫోన్‌లో సంభాషించారు. ఈ సంభాషణలో ప్రధానంగా వాణిజ్యం, ఇంధన అంశాలపై చర్చించినట్లు ట్రంప్ స్వయంగా వెల్లడించారు.

రష్యా నుంచి చమురు కొనుగోళ్లను పరిమితం చేస్తామని ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ప్రధాని మోదీ కూడా ట్రంప్‌తో మాట్లాడినట్లు ధ్రువీకరించారు. దీపావళి శుభాకాంక్షలు తెలిపినందుకు ట్రంప్‌కు ధన్యవాదాలు తెలుపుతూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అయితే, చర్చించిన అంశాల వివరాలను ఆయన వెల్లడించలేదు. ఉగ్రవాదంపై రెండు దేశాలు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ ఒప్పందంలో భాగంగా, జన్యుమార్పిడి చేయని అమెరికా మొక్కజొన్న, సోయామీల్ దిగుమతులకు భారత్ అనుమతించే అవకాశం ఉందని సమాచారం. సుంకాలు, మార్కెట్ యాక్సెస్ వంటి అంశాలను

ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేయవచ్చని తెలుస్తోంది. ఈ నెలలో జరగనున్న ఆసియాన్ సదస్సులోనే ఈ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై తుది ప్రకటన వెలువడవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ విషయంపై వ్యాఖ్యానించేందుకు భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, వైట్ హౌస్ వెంటనే స్పందించలేదు.

# ఏపీకి వాయుగుండం ముప్పు...

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రానున్న 12 గంటల్లో వాయుగుండంగా బలపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ వాయుగుండం ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర తీరాల వైపు కదులుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులతో బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, వాయుగుండం ప్రభావంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "అత్యవసరమైతే తప్ప ఎవరూ ప్రయాణాలు చేయవద్దు. ప్రాణనష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం" అని ఆమె స్పష్టం చేశారు. సహాయక చర్యల కోసం జాతీయ, రాష్ట్ర విపత్తు స్పందన దళాలు (ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్), పోలీసు, అగ్నిమాపక సిబ్బందిని సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కంట్రోల్

రూమ్‌లను 24 గంటలూ పనిచేసేలా చూడాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులపై హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర సహాయం కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులోకి తెచ్చిందని, ప్రజలు 112, 1070, లేదా 18004250101 నెంబర్లను సంప్రదించాలని హెూంమంత్రి విజ్ఞప్తి చేశారు.

# భారత కార్మికులకు భారీ ఊరట.. కఫాలా విధానాన్ని రద్దు చేసిన సౌదీ అరేబియా

- మొదటి పేజి తరువాయి

వచ్చిన ఈ అమానవీయ వ్యవస్థకు ముగింపు పలుకుతూ తీసుకున్న ఈ నిర్ణయంతో కోటి ముప్పై లక్షల మంది విదేశీ కార్మికులకు విముక్తి లభించనుంది. వీరిలో సుమారు 25 లక్షల మంది భారతీయులు ఉండటం గమనార్హం. ఈ మేరకు బుధవారం నివేదికలు ధ్రువీకరించాయి.

**ఏమిటీ కఫాలా వ్యవస్థ?**

1950వ దశకంలో సౌదీ అరేబియా ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి భారత్, ఇతర ఆగ్నేయాసియా దేశాల నుంచి కార్మికులను రప్పించేందుకు కఫాలా విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ విధానం ప్రకారం, ప్రతి విదేశీ కార్మికుడికి ఒక 'కఫీల్' లేదా 'స్పాన్సర్' ఉంటారు. వీరు ఒక వ్యక్తి కావచ్చు లేదా ఒక కంపెనీ కావచ్చు. కార్మికుడి పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవడం, వారి జీతాలను నిలిపివేయడం, వారు ఎప్పుడు ఉద్యోగం మారాలి, ఎప్పుడు దేశం విడిచి వెళ్లాలో నిర్ణయించడం వంటి అమానవీయ అధికారాలు ఈ స్పాన్సర్లకు ఉండేవి. కనీసం తమపై జరుగుతున్న వేధింపుల గురించి ఫిర్యాదు చేయాలన్నా స్పాన్సర్ అనుమతి తీసుకోవాల్సిన దయనీయ పరిస్థితి ఉండేది. ఈ విధానం కార్మికుల హక్కులను కాలరాయడమే కాకుండా, వారిని వెట్టిచాకిరీలోకి నెడుతోందని కార్మిక, మానవ హక్కుల సంఘాలు ఏళ్లుగా తీవ్ర విమర్శలు చేస్తున్నాయి.

**'విజన్ 2030'లో భాగంగానే ఈ సంస్కరణ**

సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'విజన్ 2030' ప్రణాళికలో భాగంగానే ఈ కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టారు. దేశ ప్రతిష్ఠను పెంచడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, ఆర్థిక వ్యవస్థను వైవిధ్యభరితం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా 2029లో జరగనున్న ఆసియా వింటర్ గేమ్స్ వంటి అంతర్జాతీయ కార్యక్రమాలకు ముందు దేశంలో కార్మిక సంస్కరణలు తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. గతంలో అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) సైతం కఫాలా వంటి స్పాన్సర్‌షిప్ విధానాలు కార్మికుల హక్కులను హరిస్తాయని, బలవంతపు వెట్టిచాకిరీకి దారితీస్తాయని పేర్కొంది. సౌదీ అరేబియా తాజా నిర్ణయంతో కార్మికులు స్వేచ్ఛగా ఉద్యోగాలు మారేందుకు, అవసరమైతే దేశం విడిచి వెళ్లేందుకు మార్గం సుగమం కానుంది.

# త్వరలోనే రాజయ్యపేటకు జగన్ వస్తారు

- మొదటి పేజి తరువాయి

వారికి సంఘీభావం తెలిపేందుకు వైసీపీ నేతలు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా తమ గోడును విన్నవించిన మత్స్యకార మహిళలు.. ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఎదుట తమ ఆవేదన వ్యక్తం చేశారు.

మత్స్యకారుల సమస్యలను విన్న బొత్స సత్యనారాయణ వారికి భరోసా ఇచ్చారు. త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి జగన్ రాజయ్యపేటకు వస్తారని, పార్టీ మొత్తం మత్స్యకారులకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. "బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తున్న ప్రజలు సంఘ విద్రోహ శక్తులా? ఈ నిర్బంధం ఎందుకు?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బల్క్ డ్రగ్ పార్క్‌ను రద్దు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. హెూంమంత్రి అనితకు పాలన చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోవాలని తీవ్రస్థాయిలో విమర్శించారు. గ్రామస్తుల అభిప్రాయాలను జగన్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్ కూడా ప్రభుత్వంపై, హెూంమంత్రి అనితపై విమర్శలు గుప్పించారు. ఎన్నికల

ముందు బల్క్ డ్రగ్ పార్క్ వల్ల క్యాన్సర్లు వస్తాయని చెప్పి, అధికారంలోకి వచ్చాక మాట మార్చారని కన్నబాబు ఆరోపించారు. అనితను గెలిపించినందుకు ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారని అన్నారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా, 2029లో అధికారంలోకి రాగానే వాటన్నింటినీ ఎత్తివేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ.. వైసీపీ మొదటి నుంచి బల్క్ డ్రగ్ పార్క్‌కు వ్యతిరేకమని గుర్తుచేశారు. "గ్రామంలోకి రావాలంటే పోలీసులు ఆధార్ కార్డులు అడుగుతున్నారు. మరికొన్ని రోజులు పోతే పాస్‌పోర్టులు కూడా అడుగుతారేమో. వందల ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న ప్రజలు ఈ దేశ పౌరులు కారా?" అని ఆయన ప్రశ్నించారు.

# భారీ వర్షాలతో తమిళనాడు అతలాకుతలం.. ఇద్దరు మహిళలు మృతి..

- మొదటి పేజి తరువాయి

వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వాతావరణ శాఖ తమిళనాడులోని చెంగల్‌పట్టు, విల్లుపురం, కడలూరు, మైలాడుతురై జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, కడప జిల్లాలకు కూడా రెడ్ అలర్ట్ ప్రకటించింది. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. 24 గంటల వ్యవధిలో 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షాల నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ రెడ్ అలర్ట్ జారీ అయిన జిల్లాలకు 12 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను పర్యవేక్షకులుగా నియమించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, సహాయక శిబిరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. చెంగల్‌పట్టు కలెక్టర్ డి. స్నేహ మాట్లాడుతూ, "వర్షాలకు ముందే పూడికతీత పనులు పూర్తి చేశాం. నీటిని తోడే పంపులు, సహాయక కేంద్రాలు, కమ్యూనిటీ కిచెన్లు సిద్ధంగా ఉన్నాయి" అని తెలిపారు. భారీ వర్షాల

కారణంగా తమిళనాడులోని 13 జిల్లాల్లో పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. తూత్తుకుడి, తిరువారూర్ జిల్లాల్లోని పలు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. నాగపట్నం, తిరువారూర్ జిల్లాల్లో వేలాది ఎకరాల్లో వరి పొలాలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జేసీబీలు, బోట్లు, చెట్లను తొలగించే యంత్రాలతో పాటు జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) బృందాలను సిద్ధంగా ఉంచారు.

# స్పోర్ట్స్ హబ్ దిశగా ఏపీ..

- మొదటి పేజి తరువాయి

డెవలప్‌మెంట్ హెడ్ ఎలిజిబెత్ డిసిల్వాలతో మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. 40 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న పాపులస్ సంస్థ.. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ (సర్దార్ పటేల్) స్టేడియం, లండన్ ఒలింపిక్ స్టేడియం, న్యూయార్క్‌లోని యాంకీ స్టేడియం వంటి 3,500కు పైగా ప్రాజెక్టులను డిజైన్ చేసింది. ప్రస్తుతం భారత్‌లో ఎల్ అండ్ టీ సంస్థతో కలిసి పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై పనిచేస్తోంది.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ఏపీలో క్రీడారంగాన్ని బలోపేతం చేసేందుకు సహకరించాలని కోరారు. "రాష్ట్రంలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియంలు, శిక్షణా కేంద్రాల నిర్మాణానికి మీ డిజైన్ సహకారం అందించండి. పర్యావరణ హితమైన, ఇంధన సామర్థ్యం గల క్రీడా, వినోద వేదికల నిర్మాణంలో ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి" అని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు కమ్యూనిటీ క్రీడా సముదాయాలు, పర్యాటకాన్ని, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా ఇంటిగ్రేటెడ్ ఈవెంట్ స్పేస్‌ల రూపకల్పనలో కూడా భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు.

# అమరావతికి రూ.100 కోట్ల విరాళం

- మొదటి పేజి తరువాయి

బహ్రెయిన్, ఖతార్, బ్రూనై దేశాలతో పాటు భారతదేశంలోని 14 రాష్ట్రాల్లోని 27 నగరాల్లో ప్రాజెక్టులు నిర్వహిస్తోందని రవి మేనన్ ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు హాజరుకావాలని శోభా రియాల్టీ యాజమాన్యాన్ని చంద్రబాబు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

# మా నాన్న రాజకీయ జీవితం చివరి దశలో ఉంది.. వారసుడు ఎవరంటే

- మొదటి పేజి తరువాయి

ఆయన పేర్కొనడం గమనార్హం. అంతేకాకుండా, కర్ణాటకలో కాంగ్రెస్ నాయకత్వాన్ని చేపట్టడానికి సతీశ్ ఝర్కిహోళి అర్హుడని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు ముఖ్యమంత్రి మార్పు అంశంపై సంకేతాలు ఇస్తున్నట్లుగా ఉన్నాయి. స్వయంగా ముఖ్యమంత్రి కుమారుడే ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. బెళగావి జిల్లాలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో యతీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయాల్లో తన తండ్రి చివరి దశలో ఉన్నారని, ఈ సమయంలో బలమైన, ప్రగతిశీల భావజాలం కలిగిన నాయకుడు ఆయనకు అవసరమని అన్నారు. అటువంటి నాయకుడికి సిద్ధరామయ్య మార్గదర్శకంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. సతీశ్‌కు ఆ లక్షణాలు ఉన్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నడిపించేందుకు ఆయన సరైన వ్యక్తి అని యతీంద్ర అన్నారు. పెద్ద బాధ్యతలు స్వీకరించడానికి ఆయన సిద్ధంగా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి మార్పును ఉద్దేశించి యతీంద్ర ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యమంత్రి మార్పు అంశంపై సిద్ధరామయ్య, డి.కె. శివకుమార్ మధ్య ఇప్పటికే పరోక్షంగా వాగ్యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సమయంలో సతీశ్ పేరు తెరపైకి రావడం గమనార్హం.

# జీవికా దీదీలకు నెలకు రూ.30 వేలు.. తేజస్వి యాదవ్ భారీ హామీ

- మొదటి పేజి తరువాయి

కమ్యూనిటీ కార్యకర్తలకు ప్రతి నెలా రూ.30,000 గౌరవ వేతనం చెల్లిస్తామని ఆయన స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ హామీలతో మహిళా ఓటర్లలో కొత్త చర్చకు తెరలేపారు.

కేవలం వేతనం ఇవ్వడమే కాకుండా, వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తామని కూడా తేజస్వి హామీ ఇచ్చారు. జీవికా దీదీలు తీసుకున్న రుణాలన్నింటినీ మాఫీ చేస్తామని ప్రకటించారు. భవిష్యత్తులో వారికి వడ్డీ లేని రుణాలు, రూ.5 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పిస్తామని హామీల వర్షం కురిపించారు. బీహార్‌లో దాదాపు 10 లక్షల మంది ఉన్న జీవికా దీదీలే లక్ష్యంగా ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఎన్డీయే ప్రభుత్వంపై తేజస్వి విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు మహిళల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేయడాన్ని ఆయన 'లంచం'గా అభివర్ణించారు. ఆ మొత్తం సాయం కాదని, రుణమని స్వయంగా కేంద్రమంత్రి అమిత్ షానే చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. భవిష్యత్తులో ప్రభుత్వం ఆ డబ్బును తిరిగి వసూలు చేస్తుందని ఆయన అన్నారు.

**ఎవరీ జీవికా దీదీలు?**

గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత లక్ష్యంగా బీహార్ ప్రభుత్వం 2007లో 'జీవిక' అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని కింద స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసి మహిళలకు రుణాలు, శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పనిచేస్తున్న వారినే 'జీవికా దీదీలు' అని పిలుస్తారు. రాష్ట్ర రాజకీయాల్లో వీరు బలమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు.

# పాక్‌లో ధరల మంట.. కిలో టమాటా రూ. 600, అల్లం రూ. 750!

- మొదటి పేజి తరువాయి

చేరడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రస్తుతం టమాటాలకు డిమాండ్ ఎక్కువగా ఉందని, కానీ సరఫరా చాలా తక్కువగా ఉందని రావల్పిండి సబ్జీ మండీ ట్రేడర్స్ యూనియన్ అధ్యక్షుడు గులాం ఖాదిర్ తెలిపారు. "ఆఫ్ఘనిస్థాన్ నుంచి టమాటాల దిగుమతి పూర్తిగా నిలిచిపోయింది. సరఫరా తిరిగి పునరుద్ధరించబడే వరకు ధరలు తగ్గే అవకాశం లేదు" అని ఆయన స్పష్టం చేశారు. టమాటాలే కాకుండా ఇతర కూరగాయల ధరలు కూడా మండిపోతున్నాయి. కిలో అల్లం ధర రూ. 750కి చేరగా, వెల్లుల్లి రూ. 400, బఠాణీలు రూ. 500 పలుకుతున్నాయి. ఉల్లిపాయల ధర కిలోకు రూ. 120కి పెరిగింది. క్యాప్సికమ్, బెండకాయలు కిలో రూ. 300 చొప్పున అమ్ముతున్నారు. గతంలో ఉచితంగా ఇచ్చే కొత్తిమీర చిన్న కట్ట ఇప్పుడు రూ. 50కి చేరిందని స్థానిక మీడియా పేర్కొంది. పండ్ల ధరలు కూడా ఇదే స్థాయిలో ఉన్నాయి. యాపిల్స్ కిలో రూ. 250 నుంచి 350, ద్రాక్ష రూ. 400 నుంచి 600 వరకు అమ్ముతున్నారు. ధరలు విపరీతంగా పెరగడంతో చాలా మంది చిరు వ్యాపారులు టమాటాలు, బఠాణీలు, అల్లం, వెల్లుల్లి వంటివి అమ్మడం మానేశారు. పాకిస్థాన్ ఇటీవల ఆఫ్ఘన్ భూభాగంపై వైమానిక దాడులు చేయడం, ఆ దేశ శరణార్థులను బలవంతంగా వెనక్కి పంపడం వంటి పరిణామాల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఈ ఉద్రిక్తతలే ప్రస్తుతం నిత్యావసరాల సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇరాన్ నుంచి దిగుమతి చేసుకునే కూరగాయల కంటే వాఘా సరిహద్దు ద్వారా భారత్ నుంచి వచ్చే కూరగాయలు చౌకగా లభిస్తాయని ఓ వ్యాపారి చెప్పినట్లు స్థానిక పత్రికలు నివేదించాయి.

## వైవియు వసతి గృహాలను తనిఖీ : ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



**కడప పెన్ పవర్ అక్టోబర్ 22 :** యోగి వేమన విశ్వవిద్యాలయ వసతి గృహాలను బుధవారం ఉదయం విద్యార్థుల అల్పాహారం తీసుకునే సమయంలో ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అల్పాహారం రుచి ఎలా ఉంది, రోజూ భోజనం, కూరలు రుచికరంగా ఉంటున్నాయా లేదా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహం ప్రాంగణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు రికార్డులను చూశారు. విద్యార్థినిలు ఉంటున్న వసతి గృహంలోనూ మెనూ గమనించారు. వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పరిశుభ్రతతో ఆహార పదార్థాలను సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. ఉపకులపతి వెంట వసతి గృహాల చీఫ్ వార్డెన్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, డాక్టర్ రెడ్డయ్య ఉన్నారు.






### అకడమిక్ పరిశోధనలపరంగా

## అభివృద్ధి దిశగా ముందుగా వెళదాం

### – ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్

**కడప పెన్ పవర్ అక్టోబర్ 22 :** అకడమిక్‌గా పరిశోధనలపరంగా అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో అన్ని శాఖల విభాగాధిపతులు,సహచర అధ్యాపకులు క్రియాశీలకంగా వ్యవహరించాలని వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఉద్ఘాటించారు. రాబోయే రోజుల్లో నిర్వహించనున్న కాన్వకేషన్లో నిష్ణాతులైన వారికి గౌరవ డాక్టరేట్ లను ఇవ్వాల్సి ఉంటుందని ఆ జాబితాను మనం సంసిద్ధం చేయాల్సి ఉందన్నారు. అలానే బంగారు పతక దాతలను గుర్తించి వారిద్వారా విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా పథకాలను చూడాలన్నారు. ప్రతి డిపార్ట్మెంట్లో స్కాలర్ల హాజరు తప్పనిసరి అన్నారు. నాణ్యమైన రీసెర్చ్ పేపర్లను ప్రఖ్యాత జర్నల్స్ లో ప్రచురితమయ్యేలా వారిని సమాయత్తం చేయాలన్నారు. రీసెర్చ్ మెథడాలజీ, పరిశోధన పద్ధతులు ప్రతిస్కాలర్ తెలుసుకోవాల్సిందేనని చెప్పారు. స్వయం కోర్సులలో వారు ప్రవేశాలు పొందేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పిజి అడ్మిషన్ల కోసం కార్యచరణ ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. అడ్మిషన్ల కోసం ప్రచారాలను నిర్వహించాలని సూచించారు. తక్షణ స్పాట్ అడ్మిషన్లలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. అనంతరం జరిగిన ప్రధానమంత్రి ఉచ్ఛరత శిక్షా అభియాన్(పీఎం ఉష ) సమావేశంలో పలు సూచనలిస్తూ ఇందులో ఉన్న సభ్యులందరూ మార్చి 31వ తేదీలోపు వర్క్ షాపులు, సెమినార్లు, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్ , అన్ని శాఖల అధిపతులు, సమన్వయకర్తలు, పి.ఎం.ఉషా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన పైప్ లైన్‌లను ప్రారంభించిన మంత్రి పయ్యావుల



**అనంతపురం, పెన్ పవర్, అక్టోబర్ 22 :** ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని విడపనకల్ మండలం హావళిగి, పాల్తూరు గ్రామాల్లో బుధవారం రూ.7.40 కోట్ల అంచనాతో హావళిగి, పాల్తూరు, జి.మల్లాపురం, కరకముక్కల, చీకలగుర్కి, ఉండబండ, విడపనకల్ మరియు ఇతర గ్రామాలలోని ప్రతి ఇంటికీ త్రాగునీటి సౌకర్యము కల్పించే నూతన పైప్ లైన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలో అభివృద్ధి ఎప్పుడు చేసినా కూడా మీ పయ్యావుల కేశవ్ చేయడం జరిగిందన్నారు. అనంతపురం నుంచి బళ్లారి రోడ్ అయినా, ఉరవకొండలో జూనియర్ కాలేజీ కట్టినా, ఆసుపత్రి కట్టినా మహిళా జూనియర్ కాలేజ్, గ్రామాల్లో పాఠశాలల భవనాలు కట్టినా, జిబిసి కాలువలకు సిమెంట్ లైనింగ్ పూయడం కూడా తామే పని చేయడం జరిగిందని, గత ఐదేళ్లలో గంప మన్ను కాలువలో తీయలేదన్నారు. హావళిగి గ్రామంలో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడే వారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రామానికి పైప్ లైన్ వేయడం జరిగిందని, మరో 10 ఏళ్లు తాగునీటికి ఇబ్బంది లేదన్నారు. రాష్ట్రానికి మంత్రినైనా ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి మొదటి కూలీగానే పని చేస్తామన్నారు. ఉరవకొండ తనకు రాజకీయంగా జన్మనిచ్చిందని, ఈ స్థాయికి తీసుకు వచ్చిందని, గెలిచినా, ఓడినా కూడా 30 ఏళ్లుగా మిమ్మల్ని విడిచిపెట్టలేదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు అడక్కపోయినా నీటి పథకాన్ని మంజూరు చేశామని, గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, అన్నింటినీ ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరిస్తామన్నారు. పాఠశాలలు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు అన్నింటిని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళతామని, ఖచ్చితంగా ఎక్కడ ఉన్నా కూడా ప్రజల కోసం తాము పనిచేస్తానన్నారు. రాజకీయంగా పెద్ద స్థానంలో కూర్చోబెట్టారని, అది మీ ఆశీర్వాదమేనని, ఈరోజు మంత్రిగా రాష్ట్రం కోసం పని చేయాల్సి వస్తోందని, రోజు ఉదయం 10 గంటలకు వెళితే రాత్రి 11 వరకు ఇంటికి వచ్చే పరిస్థితి లేదని, రాష్ట్రం అప్పుల ఇబ్బందుల్లో ఉందని, ఉరవకొండ నియోజకవర్గమే కాదు, రాష్ట్రం మొత్తం కూడా నిలబెట్టుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. హామీ ఇచ్చిన పథకాలను అమలు చేస్తూ వస్తున్నామని, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఇద్దరు ముగ్గురు పిల్లలు ఉన్నా ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగిందని, రైతుకు అన్నదాత సుఖీభవ కింద మొదటి విడత ఇచ్చామని, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, పెన్షన్లను 4,000 చేశామని, ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పేదల కోసం పనిచేయడానికే ఉందన్నారు. ఈ ఏడాది భగవంతుడు మంచి వానలు ఇచ్చాడని, మిరప పంట బాగారావాలని, మంచి ధర ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ఎక్కడ ఉన్నా తమ ఆలోచన ఉరవకొండ నియోజకవర్గంలోని ప్రతి పల్లె చుట్టూనే తిరుగుతూ ఉంటుందని, ఇక్కడ అభివృద్ధి కోసం పని చేస్తూ ఉంటానన్నారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో పేదల కోసం పనిచేస్తున్నామని, ఉరవకొండ నియోజకవర్గంలో ప్రతి సమస్యని పరిష్కారం చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత



బస్సు అమలు అవుతోందని, గ్రామస్తులు గ్రామానికి ఉచిత బస్సు కావాలని అడిగారని, అంతర్రాష్ట్ర సర్వీసులలో హావళిగి నుంచి ఉరవకొండకు ఉచితంగా బస్సులోకి ఎక్కించుకునేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న తాము అందుబాటులో ఉంటానని, సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అండర్ బ్రిడ్జిల వద్ద నీరు నిలవకుండా జాగ్రత్త పడండి

### నగరపాలక సంస్థ కమిషనర్ మరియు ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య





**తిరుపతి పెన్ పవర్ అక్టోబర్ 22 :** వర్షాల వలన నగరంలోని అండర్ బ్రిడ్జిల్లో వర్షపు నీరు నిలవకుండా తగుచర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ మరియు ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. వర్షాలతో నగరంలోని డి.ఆర్. మహల్, ఆర్.సి.రోడ్డు, బాలాజీ కాలనీ అండర్ బ్రిడ్జిల ను బుధవారం ఉదయం పరిశీలించి అండర్ బ్రిడ్జిల కింద వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు మోటార్లతో పంపింగ్ చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ ఎస్.కె.బాబు, డి.ఈ. మహేష్, ఇంజినీరింగ్, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

## నేడు జ్వేలా కార్యక్రమం



**కడప, పెన్ పవర్ అక్టోబర్ 22 :** జ్వేలా కార్యక్రమం అనగా ఈ కార్యక్రమంలో ఉరుసుకి సంకేతం గా ఒక పూల జ్వే లానీ తీసుకొని రాత్రి 10 గంటలకు కడప పురవీధుల్లో ఊరేగింపుగా ఫకీర్లతో మేళ తాళాలతో శిష్యులతో నగరంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా కడప దర్గాకు విచ్చేసి సర్వసంగపరిత్యాగి జీవ సమాధి అయినటువంటి హజరత్ పీరుల్లా మాలిక్ గుమ్మదుపైన సమర్పించి దక్షిణ భారతదేశపు సూఫీ గురువైనటువంటి హజరత్ ఖ్వాజా బందా నవాజ్ గుల్బర్గా రహమతుల్లాలై వారి పేరు మీద 11వ పీఠాధిపతి హజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరీఫుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేనీ చిష్టి ఉల్ ఖాదరి ఫాతిహాచదింపులు ఇచ్చెదరు.

## గర్భస్థ పిండ నిర్ధారణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

### – ఆర్‌డిఓ కేశవ నాయుడు




**అనంతపురం,పెన్ పవర్ అక్టోబర్ 22 :** జిల్లా వ్యాప్తంగా గర్భస్థ లింగ నిర్ధారణ చట్టాన్ని వైద్యశాఖ అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని అనంతపురం రెవెన్యూ డివిజన్ అధికారి కేశవ నాయుడు ఆదేశించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టంపై అమలు పై స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో అనంత పురం డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం ఆర్డిఓ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పి.సి. మరియు పిఎన్‌డిటి యాక్ట్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ కేశవ నాయుడు మాట్లాడుతూ జిల్లాలోని అన్నీ ప్రైవేట్ ఆసుపత్రుల పై ప్రత్యేక నిఘా ఉంచి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అదేవిధంగా టీనేజ్ ప్రెగ్నెన్సీ పై చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. అనంతరం డెమో నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పి. హెచ్.సి ల లో మరియు ఏరియా ఆసుపత్రులలో ఆడపిల్లల ప్రాముఖ్యత తెలిపే అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలో ఐసిడిఎస్ మరియు వైద్య ఆరోగ్యశాఖలు సంయుక్తంగా ఇంటింటికి వెళ్లిబాల్యవివాహాల నివారణ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు.

అలాగే స్కానింగ్ సెంటర్‌లపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని తీర్మానించారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో గర్భవిచిన్న మాత్రలు అమ్మకం జరుపుతున్న మూడు దుకాణాలకు నోటీసులు ఇవ్వడం జరిగిందని సమంత శాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఈఓ త్యాగరాజు మరియు పీడియాటిషన్ హెచ్ఓడి డా.రవికుమార్ ,గైనకాలజిస్ట్ డా. రేణుక ,పెథాలజిస్ట్ డా. శ్రీధర్, డా. దుర్గేష్, కే. శాంతలాల్, సిఐ, రెడ్ సంస్థ భానుజా, ఐసిడిఎస్ సంధ్యారాణి, ఎపిఆర్ఓ ఫక్రుద్దీన్,డిప్యూటీహెచ్ఈవోలు, విజయ భాస్కర్, వెంకటేష్, కిరణ్, డిఇఓ శ్రీకాంత్, మానిటరింగ్ కన్సల్టెంట్ ఆషారాణి పాల్గొన్నారు.

## మనోబంధు ఫౌండేషన్ స్పెషల్ డ్రైవ్...

### – భూపతి రాజు రామకృష్ణమరాజు – 23 అక్టోబర్ నుండి.. 18 నవంబర్ వరకు









**కడప పెన్ పవర్ అక్టోబర్ 22 :** నగర పాలక సంస్థ కడప కమిషనర్ ఎన్.మనోజ్ రెడ్డి గారిచే మనోబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానసిక, నిరాధారణకు గురి అయిన మానసిక అనారోగ్య వ్యక్తులను గుర్తించి వారికి సరియైన వైద్య సహాయం, మంచి ఆహారము, మంచి ఔషధాలు, యోగ, మానసిక శిక్షణ కార్యక్రమాలు, అందించి ఆరోగ్యకరమైనటువంటి వ్యక్తులుగా మార్చి వారిని తిరిగి సమాజంలోనికి ముక్తిని కల్పించటం మన మనోబంధు ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం.

అందులో భాగంగా ఈనెల 23 నుండి నవంబర్ 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా అందరి సహకారంతో ముఖ్యముగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్, జిల్లా అన్ని అధికార యంత్రాంగ ఆఫీసర్ల, మరియు ముఖ్యముగా సివిల్ సొసైటీ స్వచ్ఛంద సేవకుల సహకారంతో దేశంలోనే



మనోబంధు ఫౌండేషన్ సేవలు విస్తృత పరుస్తున్నారు. కావున ప్రజలందరూ మీ యొక్క సహకారము ఎంతైనా అవసరం ఉన్నది. నగరపాలక కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ నగర పాలక సంస్థ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఇటువంటి వ్యక్తులు ఎవరైనా ఎదురుపడినచో వారి ఫోటోలు అడ్రస్సు, ఏరియా పోలీస్ స్టేషన్, తెలియపరచగలరు. మనోబంధు ఫౌండేషన్ సేవా ట్రస్టీ భూపతి రాజు రామకృష్ణమరాజు అందరి సహకారంతో మనోబంధు ఫౌండేషన్ సేవా సంస్థ దేశంలోని అందరి మన్ననలు పొందుతూ అనేక సేవా కార్యక్రమంలు రాష్ట్ర వ్యాప్తంగా చేయగలుగుతున్నామని ఆయన తెలియజేశారు.

## భారీ వర్షాలను నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**తిరుపతి, పెన్ పవర్ అక్టోబర్, 22 :** జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అమరావతి నుంచి హోమ్ మంత్రి అనిత అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా.. జిల్లా కలెక్టరేట్ నుండి ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య డిఆర్ఓ నరసింహులు సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ కమీషనర్ హోం మంత్రికి వివరిస్తూ.. ఈశాన్య రుతుపవనాల ప్రభావం వలన జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండేలా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. శ్రీకాళహస్తి సూళ్లూరుపేటలో ఎక్కువ శాతం వర్షపాతం నమోదయిందని, తడ, వాకాడు, కోట తీర ప్రాంతంలో కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎప్పటికప్పుడు అక్కడ పరిస్థితిని తెలుసుకోవడం పాటు పునరావాస హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో భారీ వర్షం నేపథ్యంలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఈరోజు రేణిగుంటలో ఎక్కువ వర్షపాతం వలన అక్కడ కొన్ని కాలనీలోనీ లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని అన్నారు. ఎక్కడ వర్షపు నీరు నిల్వ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నీరు కలుషితం లేకుండా ఎప్పటికప్పుడు వాటర్ టెస్టింగ్ కూడా జరుపుతున్నామని తెలిపారు. ఎలాంటి సమస్యలు లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడుతూ.. భారీ వర్షం కారణంగా జిల్లాల్లో ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ఉండాలని తెలిపారు. ఎలాంటి విద్యుత్తు అంతరాయం లేకుండా సంబంధిత శాఖ వారు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. పీహెచ్సీ సెంటర్లో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని, మెడికల్ క్యాంపులు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అన్ని శాఖాధికారులు అప్రమత్తంగా ఉండి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.. జిల్లాలోని డ్యాములు నీటి నిల్వ స్థాయిని తెలుసుకుంటూ ఇరిగేషన్ శాఖ వారు పర్యవేక్షించాలన్నారు. అనంతరం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను పరిశీలించి ఎప్పటికప్పుడు వర్షపాత నమోదు వివరాలను, రిపోర్టులను తెలియజేసేలా ఉండాలని తెలిపారు.

## సాతి క్యాంపెయిన్ నిరుపేద పిల్లలకు ఆధార్ రిజిస్ట్రేషన్ మొదలగు అంశాలపై ఆధార్ సెంటర్ విజిట్



**కడప పెన్ పవర్ అక్టోబర్ 22 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు గౌరవ శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు సాతి క్యాంపెయిన్ ఆధార్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న నిరుపేద పిల్లల ఆధార్ ప్రోగ్రెస్ కొరకు కడప నగరం మోచంపేట నందుగల ఆధార్ సెంటర్ ను విజిట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధార్ రిజిస్ట్రేషన్, ఆధార్ కార్డుకు పట్టే సమయము, ఆధార్ లో ఏమైనా సమస్యలు వస్తే తిరిగి ఎలా చేయించుకోవాలి మొదలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. నిరుపేద పిల్లల ఆధార్ రిజిస్ట్రేషన్ లను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆధార్ సెంటర్ నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు.

### "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల (బాలికలు) విజిట్ మరియు న్యాయవిజ్ఞాన సదస్సు"

**కడప పెన్ పవర్ అక్టోబర్ 22 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు గౌరవ శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కడప నగరం చిన్న చౌక్ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల (బాలికలు) ను విజిట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా టీచర్ల కొరత, భవన రిపేర్లు, గత ఐదు సంవత్సరముల నుండి కాస్మోటిక్ చార్జీలు ఇవ్వడం లేదు, సీసీ కెమెరాలు పనిచేయడం లేదు, ఆరో ప్లాంట్ లేదు మొదలగు విషయాలను విద్యార్థినిలు గౌరవ జడ్జి గారి దృష్టికి తీసుకురావడం జరిగినది, ఈ విషయాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తాను అని చెప్పడం జరిగినది. అనంతరం వసతిగధులను, టాయిలెట్స్, నీటి సదుపాయాలు, వారికి అందుతున్న భోజనం సదుపాయాలను, మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరము, పోక్సో చట్టము, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి, చదివిన సంస్థకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి, గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ న్యాయ సహాయం కోసం హెల్ప్‌లైన్ – 15100, చైల్డ్ లైన్ నెంబర్ 1098, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి, చదివిన సంస్థకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, వార్డెన్, ఉపాధ్యాయునిలు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

### నగరపాలక యంత్రాంగానికి కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం..



**కర్నూలు పెన్ పవర్ అక్టోబర్ 22 :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో, నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ యుద్ధ ప్రాతిపదికన సహాయక, పునరావాస ఏర్పాట్ల చర్యలు చేపట్టాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని అధికారులు, సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండి, తమ విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ అధికారులకు, సచివాలయ సిబ్బందికి కమిషనర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదకరమైన శిథిలావస్థలో ఉన్న భవనాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి, తక్షణమే సురక్షిత ప్రాంతాలకు/పునరావాస కేంద్రాలకు తరలించాలని, నగరంలో ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా, డ్రైనేజీలు, కాలువల్లోని పూడిక, అడ్డంకులను వెంటనే తొలగించి నీరు సాఫీగా పారేలా చూడాలని సూచించారు. పోలీసులు, రెవెన్యూ, ఆర్&బి, నీటిపారుదల (ఇరిగేషన్), విద్యుత్ వంటి అన్ని శాఖల అధికారులతో నియమింపబడిన నోడల్ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. నోడల్ అధికారులు, ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు కార్యదర్శులు విధుల్లో ఉండి తమ పరిధిలోని ప్రాంతాలను గంట గంటకు పర్యవేక్షించాలని, తాత్కాలిక పునరావాస కేంద్రాల్లో ఉండేవారికి త్రాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు, సందేహాలు స్వీకరించడానికి కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో నెంబర్ 08518221847 లేదా 7422992299 లకు కాల్ చేయాలని కోరారు. ఈ అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, తదుపరి ఆదేశాలు వచ్చేవరకు నగరపాలక సంస్థ అధికారుల, సిబ్బంది సెలవులు అన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎటువంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## రాజంపేట, చిట్వేల్ పోలీస్ స్టేషన్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**అన్నమయ్య పెన్ పవర్ అక్టోబర్ 22 :** అన్నమయ్య జిల్లా, రాజంపేట మరియు చిట్వేల్ మండల పోలీస్ స్టేషన్ లను నేడు బుధవారం జిల్లా ఎస్పీ దీరాజ్ కునుబిల్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ రికార్డులు, కేసుల పరిశీలన, సిబ్బంది పనితీరు, పరిసరాల పరిశుభ్రతను సమీక్షించి పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీమాట్లాడుతూ...."పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పూర్తి చేసి బాధితులకు త్వరగా న్యాయం అందించాలి. ప్రజలతో మర్యాదపూర్వకంగా, వినయంగా వ్యవహరించి, పోలీస్ వ్యవస్థపై విశ్వాసం పెంచాలి," అన్నారు. అలాగే నేరాల విచారణలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెంచాలని, గస్తీ చర్యలను బలోపేతం చేయాలని, ఫిర్యాదులను ఆలస్యం లేకుండా నమోదు చేయాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణ, ఆరోగ్యం, ఫిట్‌నెస్ పై శ్రద్ధ వహించాలన్నారు. ప్రజల సమస్యలను ఆలకించి తక్షణ సహాయం అందించడమే పోలీస్ విధి అని గుర్తు చేశారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసి కొన్ని మార్పులపై సూచనలు చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ చిట్వేల్ మండల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ ను పరిశుభ్రత గా ఉంచుకోవలని, స్టేషన్ పాత భవనం కావడం తొ తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కేషు లకు సంబందించిన రికార్డులను తనిఖీ చేసేరు. తరువాత సరిహద్దు లో ఉన్న అనుంపల్లి చెకపోస్ట్ వద్ద నిరంతరం పక్కడబందిగా తనిఖీలు చేపట్టాలన్నారు.

## భారీ వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తి.తి.దే అదనపు ఈవో సమీక్ష



**తిరుపతి పెన్ పవర్ అక్టోబర్ 22 :** తిరుమలలో భక్తుల భద్రతే పరమావధిగా బుతువులవారీ తీసుకురావాలని అధికారులకు తి.తి.దే అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణలతో కలిసి, ఇతర తి.తి.దే అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. డిజాస్టర్ రెస్పాన్సివ్ టీమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ తో అనుసంధానం చేసి చీఫ్ ఇంజనీర్ గారి నేతృత్వంలో విపత్తు స్పందన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అందులో భాగంగా పురాతన గోపురాలు మరియు కట్టడాల ధృడత్వం మరియు సంరక్షించే చర్యలలో భాగంగా ఒక సంస్థాగత విభాగం ఉంటే సబబుగా ఉంటుందని అభిప్రాయం వెలిబుచ్చారు. భారీ వర్షాలకు భక్తులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. వర్షం సమయంలో భక్తులకు వేడివేడిగా అన్న ప్రసాదాలు అందించేందుకు సమయపాలనా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో క్యూలైన్లు బయటకు రాకుండా ఉన్న మౌలిక సదుపాయాలు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. దీనికి అనుగుణంగా ఎస్ఎస్‌డి టోకెన్ల జారీ తగ్గింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తద్వారా సర్వదర్శనం భక్తులు త్వరగా నారాయణగిరి షెడ్లకు చేరుకోడానికి వీలుకలుగుతుందని తెలిపారు. భారీ వర్షాలకు కొండ చరియలు, చెట్లు విరిగిపడితే ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు జేసీబీ వాహనాల ద్వారా తొలగించాలన్నారు. అటవీశాఖ మరియు రవాణా విభాగం వారికి సదరు ఆదేశాలు జారీచేయడమైనది. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా తి.తి.దే లోని అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని సమస్యలు ఎదురైనప్పుడు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రికల్ మరియు ఐటీ విభాగాలు సమన్వయంతో భక్తులకు నిర్దేశించిన ఆన్ లైన్ సేవలో ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూడాలని మరియు విద్యుత్తు సరఫరా ప్రదేశాలు మరియు జంక్షన్లు దగ్గర సరైన కంచె మరియు సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయవలసినదిగా ఆదేశించారు. విద్యుత్ విభాగాధిపతిని ఒక ప్రత్యేక విపత్తు స్పందన ఫోన్ నెంబర్ని కేటాయించి దానిని తిరుమల తి.తి.దే సిబ్బందికి మరియు భక్తులకి చేరే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇటు వంటి విపత్తు సమయాలలో వాట్సాప్ సేవలను శాఖల పరంగా విస్తృతంగా వినియోగించుకోవాల్సిందిగా సూచించారు. దిగువ ఘాట్ రోడ్డులో అక్కగార్ల గుడి మరియు మాల్వాడిగుండం పక్కన వర్షాకాల జలపాతాల వద్ద భక్తులు గుమికూడి సెల్ఫీలు తీసుకోకుండా భద్రతా సిబ్బందిని నియమించాలని సూచించారు. ఒక పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరాయంగా రెండు ఘాట్ రోడ్లలో నడిపి అవసరమైన సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ రూమ్ కు చేరవేయాల్సిందిగా సూచించారు. వర్షాకాలంలో భక్తులు జారీ పడకుండా ఆలయం, మాడ వీధుల్లో నారతో తయారు చేసిన పట్టలు (కాయర్ మేట్లు) ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో యంత్రాల ద్వారా ఎప్పటికప్పుడు నీటిని తొలగించడంతో పాటు, ఆలయం, ఆలయ పరిసరాల్లో నీటిని బయటకు పంపే ఏర్పాటు చేయాలన్నారు. భూగర్భ మురుగు నీటిలో చెత్త చేరకుండా ఎప్పటికప్పుడు నిర్మూలించి సజావుగా నీరు పోయే విధంగా చూసుకోవాలని సూచించారు. వర్షాల సమయంలో విధులు నిర్వహించే ఉద్యోగులు, కార్మికులకు రెయిన్ కోట్లు ఇవ్వాలని ఆదేశించారు. వేసవి, వర్షం, మంచు కాలాల్లో భక్తులు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు వేర్వేరుగా నిర్దేశిత ప్రణాళిక విధానం లు తయారు చేయాలని ఆయన ఆదేశించారు. శ్రీవారి ఆలయం, లడ్డూ కౌంటర్, మాడ వీధుల్లో రంగ వల్లులు, కూల్ పెయింట్ వేసిన ప్రాంతాల్లో జారి పడే ప్రమాదం ఉన్నందున, వాటిని గరుకుగా చేసి భక్తులు జారకుండా ఉండేదుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా వర్షం పడే సమయం చెట్లు విరిగిపడే ప్రమాదం ఉండటంతో భక్తులు చెట్లు కింద ఉండకూడదని సూచించారు. ఈ సందర్భంగా వైద్య విభాగానికి ప్రత్యేకమైన సూచనలు చేయడం జరిగింది.


# నెలవల విజయశ్రీ జాబ్ మేళా...




తిరుపతి పెన్ పవర్ అక్టోబర్ 22 : డాక్టర్ నెలవల విజయశ్రీ, స్థానిక శాసన సభ్యురాలు గారి జన్మదినం సందర్భంగా ఈరోజు జరిగిన జాబ్ మేళాకు నిరుద్యోగ యువత నుంచి విశేష స్పందన లభించినది. సూళ్లూరుపేట నియోజకవర్గం, గౌరవ ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించినది. ప్రతి నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని , అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ మరియు సిడాప్ ఆధ్వర్యంలో డా.నెలవల విజయశ్రీ గారు , శాసనసభ్యులు, సూళ్లూరుపేట నియోజకవర్గం వారి యొక్క సహాయ సహకారాలతో మరియు అధ్యక్షతన శ్రీ సత్య సాయి కళ్యాణ మండపం, సూళ్లూరుపేట నందు ఈరోజు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథులు గౌరవ డా.నెలవల విజయశ్రీ గారు,%మీూూ%, సూళ్లూరుపేట నియోజకవర్గం జాబ్ మేళా ను ఉద్దేశించి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు 20 లక్షలు ఉద్యోగాలలో భాగంగా ఇక్కడ ఈరోజు గత సంవత్సరము (22-10-2024 %డ% 22-10-2025) మరియు ఈ సంవత్సరము నా జన్మదినం సందర్భంగా జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి 13000/- నుంచి 25000/- వరకు వేతన సదుపాయం కలదు అని తెలియజేశారు అదేవిధంగా ఉద్యోగంలో సెలెక్ట్ కాని వారికి త్వరలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా గవర్నమెంట్ ఐటిఐ, తడ నందు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా స్కిల్ హబ్ ఏర్పాటు చేశామని అందులో ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ కాని వారికి ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని గౌరవ ఎమ్మెల్యే గారు తెలియజేశారు. అదేవిధంగా గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గం ప్రతి మూడు నెలలకు ఒకసారి నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని కావున నియోజకవర్గంలో ఉండే యువతీ యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గౌరవ ఎమ్మెల్యే గారు తెలిపారు. అదేవిధంగా యువతి యువకులు ఉపాధి అవకాశాలు పొంది మీ కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా శ్రీ. నెలవల సుబ్రహ్మణ్యం గారు, %జుఇ వీ, జుఇ% టిడిపి ఇన్చార్జ్ వారు యువతి యువకుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 22 కంపెనీలు పాల్గొన్నారు కావున యువతి యువకులందరూ మీకు నచ్చిన కంపెనీలో ఇంటర్వ్యూ హాజరయ్యి ఉపాధి అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఆర్. లోకనాథం, డిఎస్డివో, %ూజూంంఎఎ%,మాట్లాడుతూ.. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు జరిగే జాబ్ మేళాలో దాదాపు 1000 పోస్టులు ఖాళీగా ఉన్నాయని కావున యువతీ యువకులు ఈ జాబ్ మేళాని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకి 22 బహుళ జాతీయ కంపెనీలు జాబ్ మేళాకు హాజరు అవ్వగా 507 మంది హాజరవుగా, 284 మంది వివిధ కంపెనీలకు సెలెక్ట్ అయ్యి, అలాగే 37 మంది షార్ట్ లిస్ట్ అవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్. లోకనాథం,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, తిరుపతి జిల్లా, స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు మరియు ఏపీ ఎస్ ఎస్ డి సి తిరుపతి జిల్లా సిబ్బంది మొదలగువారు పాల్గొనడం జరిగినది.

## చిన్నపిల్లల సంరక్షణ సంస్థలను తరచూ తనిఖీ చేయాలి

### జిల్లాలో రిజిస్టర్ కాని చిన్నపిల్లల సంరక్షణ సంస్థలను తనిఖీ చేసి చట్ట విరుద్ధంగా ఉన్న వాటిని వెంటనే రద్దు చేయండి : జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, పెన్ పవర్ అక్టోబర్ 22 :** జిల్లాలో ఉన్న చిన్నపిల్లల సంరక్షణ సంస్థలను తరచూ తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి అమలు పై కమిటీ మెంబర్ లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల సంరక్షణ సంస్థలకి ఎంత నిధులు వచ్చాయి?? ఏ ఏ వాటికి ఎంత ఖర్చు పెట్టారు?? ఇన్ఫ్రాస్ట్రక్చర్ కోసం ఎంత ఖర్చు పెట్టారు?? పరికరాలు ఏమి అందుబాటులో ఉన్నాయనే వివరాలు ఇవ్వాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు... జిల్లాలో ప్రైవేటు సంస్థల వారిచే నిర్వహించబడుతున్న చిన్న పిల్లల సంరక్షణ సంస్థలను చివరిగా ఎప్పుడు తనిఖీ చేశారు?? అందుకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు...చిన్నపిల్లల సంరక్షణ సంస్థల పర్యవేక్షణ తరచూ జరగాలని అందుకు సంబంధించిన టీమ్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు..జిల్లాలో రిజిస్టర్ కాని పిల్లల సంరక్షణ సంస్థలను ఏ విధంగా నడిపిస్తున్నారని, వాటిని తనిఖీ చేసి యాక్ట్ కి విరుద్ధంగా ఉండే వాటిని రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు,... పోక్సో చట్టం కి సంబంధించిన నివేదికలు త్వరితగతిన పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాలు నియంత్రించే విధంగా మండల, గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారితో కలిపి ఏర్పాటు చేసిన ప్రత్యేక టీం లు సమర్థవంతంగా పని చేసి బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలన్నారు ... బాల్య వివాహాలు జరగకుండా కమిటీ లో సంబంధిత శాఖల అధికారులు అందరూ కలిసి ఒక ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాల గురించి ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. జనవరి 2025 నుండి ఇప్పటివరకు షాపులలో పని చేసే బాల కార్మికులను ఎంతమందిని గుర్తించి పట్టుకున్నారు అని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని ఆరా తీశారు?? 22 మందిని పట్టుకున్నామని కలెక్టర్ కి వివరించగా అంత తక్కువ మంది ఉండరని షాపులను బాగా తనిఖీ చేసి కార్మిక శాఖ చట్టం సక్రమంగా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు. మిషన్ శక్తి లో భాగంగా వన్ స్టాప్ సెంటర్, నారీ ఆదాలత్, శక్తి సదన్, సఖి నివాస్ గురించి సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.. ఆదోని లో కూడా వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి విజయ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, డి ఆర్ డి ఏ పిడి రమణ రెడ్డి, సిపిఓ భారతి, అదనపు డి ఎం హెచ్ ఓ డా.భాస్కర్, డి పి ఓ భాస్కర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, కమిటీ మెంబర్ లు తదితరులు పాల్గొన్నారు..

## మనోబంధు ఫౌండేషన్ స్పెషల్ డ్రైవ్...

### - కడప డిఎస్పి ఏ. వెంకటేశ్వర్లు



**కడప పెన్ పవర్ అక్టోబర్ 22 :** కడప డిఎస్పి ఏ వెంకటేశ్వర్లు గారిచే మనోబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానసిక, నిరాధారణకు గురి అయిన మానసిక అనారోగ్య వ్యక్తులను గుర్తించి వారికి సరియైన వైద్య సహాయం, మంచి ఆహారము, మంచి ఔషధాలు, యోగ, మానసిక శిక్షణ కార్యక్రమాలు, అందించి ఆరోగ్యకరమైనటువంటి వ్యక్తులుగా మార్చి వారిని తిరిగి సమాజంలోనికి ముక్తిని కల్పించటం మన మనోబంధు ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం. అందులో భాగంగా ఈనెల 23 నుండి నవంబర్ 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా అందరి సహకారంతో ముఖ్యముగా పోలీస్ డిపార్ట్మెంట్,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, జిల్లా అన్ని అధికార యంత్రాంగ ఆఫీసర్ల, మరియు ముఖ్యముగా సివిల్ సొసైటీ స్వచ్ఛంద సేవకుల సహకారంతో దేశంలోనే మనోబంధు ఫౌండేషన్ సేవలు విస్తృత పరుస్తున్నారు. కావున ప్రజలందరూ మీ యొక్క సహకారము ఎంతైనా అవసరం ఉన్నది. కడప డిఎస్పి ఏ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్, తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఇటువంటి వ్యక్తులు ఎవరైనా ఎదురుపడినచో వారి ఫోటోలు అడ్రస్సు, ఏరియా పోలీస్ స్టేషన్, తెలియపరచగలరు. మనోబంధు ఫౌండేషన్ సేవా ట్రష్టి సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, అందరి సహకారంతో మనోబంధు ఫౌండేషన్ సేవా సంస్థ దేశంలోని అందరి మన్ననలు పొందుతూ అనేక సేవా కార్యక్రమం లు రాష్ట్ర వ్యాప్తంగా చేయగలుగుతున్నామని ఆయన తెలియజేశారు.

## 37 డివిజన్ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ : నగర కమిషనర్ ఎన్.మనోజ్ రెడ్డి



**కడప పెన్ పవర్ అక్టోబర్ 22 :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి ఈరోజు ఆకస్మిక తనిఖీ లో భాగంగా మొదట 37వ డివిజన్ అల్మాస్ పేట సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది హాజరు రికార్డులు పరిశీలించి, వారు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "పుర మిత్ర" అప్ డౌన్లోడ్స్ డేటా గురించి తెలుసుకుని ఎక్కువ మంది ప్రజలు డౌన్లోడ్ చేసుకునేలా సచివాలయ సిబ్బంది పని చేయాలని ఆదేశించారు. తరువాత లోతట్టు ప్రాంతాలు, బుగ్గవంక మరియు బస్టాండ్ ప్రాంతాలలో పర్యటించి అక్కడ వర్షం నీటి సమస్య గురించి అక్కడి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత ఇంజనీరింగ్ మరియు సానిటేషన్ అధికారులను ఆదేశించారు. రాబోయే మూడు రోజులు నగరానికి భారీ వర్షసూచన ఉండడంతో కమీషనర్ గారు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు మరియు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో హెల్ప్ లైన్ (9949093772) ఏర్పాటు చేసి ప్రజలు చెప్పిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ప్రతి విద్యార్థి తప్పక అపార్ ఐడి కలిగి ఉండాలి

### పెండింగ్‌లో ఉన్న అపార్ ఐడి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయండి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల, పెన్ పవర్ అక్టోబర్ 22 :** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల అపార్ ఐడి నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత విద్యా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అపార్ ఐడి పురోగతిపై క్లస్టర్ హెచ్ఎంలు, ఎంఈఓలు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ, "అంగన్వాడీ స్థాయి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న ప్రతి విద్యార్థి తప్పనిసరిగా అపార్ ఐడి కలిగి ఉండాలన్నారు. ఆధార్ కార్డు ప్రతి పౌరుడికి అవసరమైనట్లు, విద్యార్థులకు అపార్ ఐడి కూడా అంతే ముఖ్యమైనదని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 85 శాతం విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్ పూర్తయిందని, మిగిలిన 15 శాతం విద్యార్థుల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. అపార్ ఐడి ద్వారా విద్యార్థులకు స్కాలర్షిప్స్, ప్రభుత్వ ప్రయోజనాలు, వివిధ విద్యా పథకాలు సులభంగా అందుతాయన్నారు. కొంతమంది విద్యార్థుల ఆధార్ కార్డుల్లో పేర్లు లేదా వివరాల్లో పొరపాట్లు ఉండటం వల్ల అపార్ ఐడి జనరేషన్ ఆలస్యమవుతోందని గుర్తించిన కలెక్టర్, "ఆధార్ కార్డులో ఉన్న తప్పులను తక్షణమే సరిచేసి ప్రతి విద్యార్థికి అపార్ ఐడి లభించేలా చర్యలు తీసుకోవాలి," అని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా విద్యా అధికారి జనార్ధన్ రెడ్డి, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.




ధ్యానించేవారికి గ్రహణ శక్తి, వ్యక్తీకరించే శక్తి వేరువేరుగా ఉంటుంది. కానీ సాధనతో, వారు హృదయ భాషను అర్థం చేసుకోగలుగుతారు.
- దాజీ

## "మీ డబ్బు-మీ హక్కు" పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల,పెన్ పవర్ అక్టోబర్ 22 :** "మీ డబ్బు-మీ హక్కు" అనే నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలలపాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో "మీ డబ్బు-మీ హక్కు" అనే గోడ పత్రికను విడుదల చేశారు. యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి. నరసింహారావు, ఎల్డీఎం రవీంద్ర కుమార్, యూనియన్ బ్యాంక్ నూనెపల్లె బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జున, డిఇఒ, కేజీబీవీ ప్రిన్సిపల్ తదితరులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని లేదా మరచిపోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పించబడుతోందన్నారు. ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయడం, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, బీమా పాలసీలు మరియు ఇతర ఆర్థిక సాధనాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తును సురక్షిత చేసుకుంటున్నారని, అయితే కొన్ని సందర్భాల్లో ఈ ఆస్తులు పరిపక్వతకు వచ్చిన తర్వాత లబ్ధిదారులకు చేరకపోవడానికి ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు, లేదా నామినీ వివరాల లోపం వంటి కారణాలు ఉన్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు సాధ్యమైనంత వరకు లబ్ధిదారులు లేదా వారి చట్టపరమైన వారసులను సంప్రదించి ప్రయోజనాలు అందించడానికి కృషి చేస్తున్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో అది సాధ్యం కావడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కారణంగా పెద్ద మొత్తంలో నిధులు బ్యాంకులు, బీమా సంస్థలు మరియు ఇతర ఆర్థిక సంస్థల్లో క్లెయిమ్ చేయని రూపంలో నిల్వగా మిగిలిపోతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో, భారత ప్రభుత్వం సమన్వయంతో ఐదు ప్రధాన ఆర్థిక సంస్థలు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా , ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా, పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ , మరియు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ కలిసి మూడు నెల ప్రచారాన్ని ప్రారంభించాయని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రచారం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని నిధులను గుర్తించి, సరైన పత్రాలతో సులభంగా క్లెయిమ్ చేసుకోవడానికి వీలు కల్పించబడుతుందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం కూడా ఈ ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేయబడిందని వివరించారు. "తమ ఆర్థిక హక్కులను వినియోగించుకోండి. క్లెయిమ్ చేయని నిధులను ఇప్పుడే కనుగొని, మరచిపోయిన ఆర్థిక ఆస్తులను కొత్త అవకాశాలుగా మార్చుకోండి." అని కలెక్టర్ సూచించారు. అనంతరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు మహిళా అభివృద్ధి కోసం నంద్యాల జిల్లాలోని 27 కస్తూర్బా గాంధీ బాలికా పాఠశాలలకు ఒక్కొక్క పాఠశాలకు ఒకటి చొప్పున మొత్తం 27 కంప్యూటర్లు అందజేశారు.

# IISERలో ఘనంగా 'స్వచ్ఛోత్సవ్'

## - సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం









**తిరుపతి పెన్ పవర్ అక్టోబర్ 22 :** కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో బుధవారం 'స్వచ్ఛోత్సవ్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తిరుపతిలోని భారతీయ విజ్ఞాన శిక్షణ మరియు పరిశోధన సంస్థ IISERలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బందికి స్వచ్ఛతే సేవ-2025 కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ, భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొనే స్వచ్ఛత, పారిశుద్ధ్య నిర్వహణ సవాళ్లకు IISER విద్యార్థులు, శాస్త్రవేత్తలు వినూత్న పరిష్కారాలు కనుగొనాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న పట్టణీకరణ, మారుతున్న ప్రజా అలవాట్లతో దేశం ఎదుర్కొనే పారిశుధ్య, వ్యర్థాల సమస్యల పరిష్కారమే మానవాళి మనుగడకు కీలకమని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ అభియాన్ 2014లో ప్రారంభించిన నాటినుంచి గ్రామాలలో, పట్టణాలలో స్వచ్ఛత పట్ల సమాజంలో పెరిగిన అవగాహన సానుకూల ఫలితాలనిస్తున్నదని రమేష్ చంద్ర వివరించారు. ఆరు లక్షలకు పైగా గ్రామాలు బహిరంగ మలవిసర్జన నుంచి బయటపడగా, దేశంలో 85 శాతానికి పైగా గృహాలలో మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందని, తద్వారా ఆరోగ్య, ఆర్థిక సూచికలో భారత్ పైకి చేరుతున్నదని తెలిపారు. దేశాన్ని 2047 కల్లా వికసిత భారత దేశంగా ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టడానికి ప్రతి పౌరుడు పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించి, 'పరిశుభ్రతే సేవ' అనే సందేశాన్ని ఇవ్వడమే స్వచ్ఛతా హి సేవ ముఖ్య ఉద్దేశమని రమేష్ చంద్ర తెలిపారు. భారతీయ విజ్ఞాన శిక్షణ మరియు పరిశోధన సంస్థ తిరుపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హాస్సేన్ భుక్య మాట్లాడుతూ, కళాశాలను పరిశుభ్రంగా ఉంచడంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్లాస్టిక్ రహిత కళాశాలగా మార్చడంలో ముందడుగు వేస్తున్నామని తెలిపారు. డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ కుమార్ హిమాన్షు శేఖర్ మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించేందుకు కళాశాల ఆవరణలో మొక్కలు పెంచుతున్నామని అందులో భాగంగా అమ్మ పేరిట ఒక్క మొక్క అనే కార్యక్రమం ద్వారా మొక్కలను నాటి మొక్కల యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. స్వచ్ఛతే సేవ ఇతివృత్తంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. అందరూ స్వచ్ఛతకు కట్టుబడి ఉంటామని స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని సాధించడంలో వేసే మన చిన్న అడుగులు ఎంత పెద్ద పాత్ర పోషిస్తాయో మనం ఎప్పుడైనా ఆలోచించామా?



**కడప పెన్ పవర్ అక్టోబర్ 21 :** జాదవ్ పాయెంగ్ (భారతదేశంలోని ఒక అటవీ నివాసి) జాదవ్ పయెంగ్ యొక్క ఈ ఆత్మకథ నిజంగా ఆసక్తికరంగా, స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. జీవితంలో అసాధ్యం అంటూ ఏదీ లేదని మనకు తెలియజేస్తుంది.

జాదవ్ పయెంగ్ 60 ఏళ్ల రైతు. ఐదుగురు సభ్యులున్న కుటుంబం అతనిది, ఈశాన్య భారతదేశంలో నిరాడంబరమైన ఇంట్లో నివసిస్తున్నాడు. కానీ అతను ఒంటరిగా చేసినదేమిటో తెలిస్తే మీరు చాలా ఆశ్చర్యపోతారు. ఇది మనకు స్ఫూర్తిదాయకమే అయినా, రాబోయే తరాలు కూడా అతని నుండి చాలా నేర్చుకోవచ్చు. ఓ జర్నలిస్టుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన జీవిత విశేషాలను ఆయన పంచుకున్నాడు. విలేఖరితో ఇలా చెప్పాడు, "ప్రస్తుతం మనం కూర్చున్న ఈ ప్రదేశాన్ని మోఘోర్ ఖుంటి (పశువుల కొట్టం) అని పిలుస్తారు. ఈ ప్రదేశం చారిత్రాత్మకంగా చాలా ప్రముఖమైనది. 1826 లో, బర్మాకు, బ్రిటిష్ వారికి మధ్య మహాయుద్ధం (మొదటి బర్మా యుద్ధం అని కూడా పిలుస్తారు), ఇక్కడ జరిగింది. 1965 – 1970 మధ్య, బ్రహ్మపుత్ర నదికి తీవ్రమైన వరద వచ్చి, ఆ వరద ఇక్కడ భయంకరమైన విధ్వంసం సృష్టించింది. ఇక్కడ ప్రతిదీ కొట్టుకుపోయింది. దీని కారణంగా ఇక్కడ 10 కిలోమీటర్ల మేర కోత ఏర్పడి మోఘోర్ ఖుంటి ఒక బంజరు భూమిగా మారిపోయింది. "16 సంవత్సరాల వయస్సులో, కరువు కారణంగా చెట్లు, మొక్కలు, వందలాది పాములు చనిపోతున్నాయని, అడవిని కోల్పోవడం వల్ల జంతువులు పారిపోతున్నాయని, ఆ భూమి నిర్మానుష్యంగా మారిపోతోందని నేను గ్రహించాను." జాదవ్ పయెంగ్ 16 ఏళ్ల ఆ చిన్న వయసులోనే ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నాడు. అతను మొదట ఒక పడవను నిర్మించాడు. ప్రతిరోజూ తన చెట్ల నుండి కొమ్మలను కత్తిరించి, 20 నిమిషాలు నడిచి, ఆపై తను నిర్మించిన పడవలో నదిని దాటి, ఆ తర్వాత మరో రెండు గంటలు నడిచి, ఒక్క చెట్టు కూడా లేని, ఆ ఖాళీ బంజరు భూమికి వెళ్ళేవాడు, అక్కడ అతను ఆ చెట్టు కొమ్మను భూమిలో నాటేవాడు. ఆ స్థలంలో ఒక్కొక్కటిగా మొక్కలు నాటడం ప్రారంభించాడు. ముందుగా వెదురు చెట్టును నాటాడు. మొదట్లో అతనికి పిచ్చి పట్టిందని అందరూ అనుకున్నారు, ఎగతాళి చేయడం మొదలుపెట్టారు. కానీ అవేమీ పట్టించుకోకుండా తన పనిని కొనసాగించాడు. క్రమంగా, అతను ఇతర జాతుల చెట్లను కూడా నాటడం ప్రారంభించాడు.

ఇది అతను ఒకటి, రెండు రోజులు, లేదా ఒకటి, రెండు సంవత్సరాలు చేసినది కాదు... నలభై సంవత్సరాల పాటూ అనుసరించిన ప్రక్రియ- ఒక చెట్టు నుండి ఒక కొమ్మను కత్తిరించేవాడు, తరువాత మొదట కాలినడకన నడిచి, పడవలో నదిని దాటి, మళ్లీ నడిచి ఆ బంజరు భూమికి వెళ్లి చెట్లను నాటేవాడు. క్రమంగా ఆ చెట్లన్నీ ఎదగడం ప్రారంభించి ఆ బంజరు భూమి పచ్చని అడవిగా మారిపోయింది. అతను నాటిన చెట్ల విత్తనాల నుండి, మరిన్ని చెట్లు వాటంతట అవే పెరగడం ప్రారంభించాయి. చాలా సంవత్సరాల తరువాత, ఆ అడవిలో జంతువులు కనిపించడం మొదలయ్యాయి. ఏనుగులు, పులులు, ఖడ్గమృగాలు, జింకలు, అనేక ఇతర వన్యప్రాణులు ఆ అడవి, అక్కడ ఉన్న పచ్చదనం వల్ల ఆకర్షించబడ్డాయి. ఆయన ఇంకా మాట్లాడుతూ.. " చెట్ల వల్ల అక్కడి వాతావరణం కూడా మారిపోవడం మొదలయ్యింది, వ్యవసాయం చేయడం సులభమయ్యింది, దానితోపాటు జీవనోపాధి పొందడం సులువైంది." న్యూయార్క్ సెంట్రల్ పార్క్ కంటే పెద్దదైన ఆ అడవి 550 హెక్టార్లలో విస్తరించి ఉందని తెలిస్తే ఆశ్చర్యం వేస్తుంది. 2010లో జాదవ్ పాయెంగ్ గురించి స్థానిక మీడియాకు తెలియడంతో, క్రమంగా ఈ వార్త దేశమంతా ఒక సంచలనాన్ని కలిగించింది. అతను ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరు పొందాడు. భారత రాష్ట్రపతి ఆయనకు ఫోన్ చేసి అభినందనలు, అవార్డులు అందజేశారు. దేశ విదేశాలలో పర్యావరణం, వాతావరణ మార్పులపై మాట్లాడటానికి అతను ఇప్పుడు ఆహ్వానింపబడుతున్నాడు. ఒక సాధారణ రైతు నుండి లక్షలాది మందికి ఆదర్శంగా నిలిచాడు. 40 సంవత్సరాల తరువాత, అతను ఇప్పటికీ క్రమం తప్పకుండా చెట్లను నాటతాడు, కానీ ఇప్పుడు అతని తదుపరి లక్ష్యం కొంచెం భిన్నమైనది. ఇప్పుడు తన స్నేహితుడితో కలిసి చెట్లను ఎలా నాటాలి అన్నదాని మీద ఒక పుస్తకం రాయాలనుకుంటున్నాడు. పిల్లలకు చిన్నప్పటి నుంచే ప్రకృతి ప్రాధాన్యతపై అవగాహన కల్పించి, చిన్నప్పటి నుంచే విత్తనాలు జల్లడంతో పాటు మొక్కలు నాటడం, పర్యావరణం పట్ల బాధ్యతగా మెలగడంలాంటివి చేస్తే ప్రస్తుత పర్యావరణానికి సంబంధించిన ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అతని అభిప్రాయం. ఈ సందేశాన్ని వీలైనంత ఎక్కువగా వ్యాప్తి చేయాలనుకుంటున్నాడు. ఈరోజు కూడా "నేను ఎప్పటికీ ఆగను" అని అంటాడు. అతను మనందరితో ఒక సందేశాన్ని పంచుకోవాలనుకుంటున్నాడు.... "మనం ఏదైనా మంచి చేసి, చాలా కాలం పాటు ప్రతిరోజూ చిన్న చిన్న అడుగులు వేస్తే, ఏదో ఒక రోజు, మనం ప్రపంచాన్ని మరింత మెరుగ్గా చేసి, మంచిగా మార్చేదేదో, పెద్దది, ఖచ్చితంగా చేస్తాం ...."

లక్ష్యాన్ని సాధించే దిశగా వేసే ప్రతీ చిన్న అడుగు, మన సంకల్ప శక్తిని బలపరుస్తుంది.

**దాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**


# పిల్లల భవిష్యత్తు భద్రతకు, ఆర్థిక స్థిరత్వాం కోసం పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం

## - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, పెన్ పవర్ అక్టోబర్ 22 :** పిల్లల భవిష్యత్తు భద్రతకు, ఆర్థిక స్థిరత్వం కోసం పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ అనే పథకం కింద 18 సంవత్సరాలు వయస్సు పూర్తి చేసుకున్న 7 మంది పిల్లలకు పోస్ట్ ఆఫీసు సేవింగ్స్ అకౌంట్ పాస్ పుస్తకాలను కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం కింద పిల్లలు స్వతంత్రంగా జీవించడానికి, ఆత్మవిశ్వాసం, ప్రేరణ కోసం సాయం అందుతుందని కలెక్టర్ తెలిపారు.. కరోనా మహమ్మారి కారణంగా తల్లిదండ్రులు చనిపోయి ఆ ఇంటి పిల్లలు చదువులకు దూరం అవుతున్న నేపథ్యంలో, వారికి ఆర్థిక సాయం అందించడానికి భారత ప్రభుత్వం ఈ పథకాన్ని లాంచ్ చేసిందన్నారు... ఈ పథకంలో భాగంగా జిల్లాలో 7 మంది పిల్లలకు పోస్ట్ ఆఫీస్ బ్యాంక్ ఖాతాలో కేంద్ర ప్రభుత్వం నుండి 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం నుండి 10 లక్షల ఎక్స్గ్రేషియా ను ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు ..అనంతరం అక్కడే ఉన్న పిల్లలతో కలెక్టర్ మాట్లాడుతూ బాగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి విజయ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద లు తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ప్రతీ క్షణం అత్యుత్తమమైన వాటి కోసం మనం వెతుకుతూ ఉంటామా?





Shri.S.Krishna Reddy
REGIONAL DIRECTOR, EDUCATIONAL CELL, A.P&TS

**కడప పెన్ పవర్ అక్టోబర్ 22 :** ప్రేమ – వివాహంపై సంభాషణ ఒక కుర్రవాడు పల్లెటూరిలో నివసిస్తున్న తన తాతయ్య దగ్గరకు వచ్చాడు. ఒక రోజు ఉదయం, అల్పాహారం చేస్తున్నప్పుడు,అతను పరధ్యానంలో ఉన్నట్లుగా గమనించి, తాతయ్య ఇలా అడిగాడు, "ఏమైంది నాయనా, అలా ఉన్నావు?" ఆ కుర్రాడు ఒక్కసారిగా తలెత్తి, "తరచుగా అందరూ తాము ప్రేమిస్తున్న వ్యక్తిని కాకుండా వేరే వ్యక్తిని ఎందుకు పెళ్లి చేసుకుంటారు?" అని అడిగాడు. చిన్న కుర్రవాడి నోటి నుండి ఆ ప్రశ్న విని తాత అవాక్కయ్యి,"నువ్వు బాగానే ఉన్నావు కదా?" అని అనుమానంగా అడిగాడు. అతను ఆందోళనగా చూస్తూ, వెంటనే ఇలా సమాధానం చెప్పాడు, " నేను బాగానే ఉన్నా! కానీ ... నగరంలో నా చుట్టూ ఉన్న వారిని చూసిన దానిని బట్టి, నాకు కొంత ఆశ్చర్యంగా ఉంది." తాతయ్య ప్రేమగా చిరునవ్వు నవ్వి, "నీ ప్రశ్నకు నేను సమాధానం చెప్తాను, కానీ ముందుగా అల్పాహారం తిను", అన్నాడు. కుర్రవాడు తల వూపి, తినడం ముగించాడు. అప్పుడు, వారు అలా నడుచుకుంటూ బయటకు వెళ్లారు. తాతయ్య, "సరే, ఈ రోజు నీవడిగిన ప్రశ్నలకు ఈ పొలాలు సమాధానం ఇస్తాయి." కుర్రవాడు అయోమయంగా చూశాడు, కానీ తాతయ్య ఇలా కొనసాగించాడు, "ఆ గోధుమ పొలానికి వెళ్లి, నీకు దొరికిన ఉత్తమమైన, మంచి గోధుమ మొక్కను తీసుకురా. కానీ నియమం ఏమిటంటే, ప్రతి వరుసలోకి నువ్వు ఒక్కసారి మాత్రమే వెళ్ళాలి, వెనక్కి రాకూడదు, ముందుకే వెళ్ళాలి. "ఆ కుర్రవాడు గోధుమ పొలంలోకి ప్రవేశించాడు, మొదటి వరుస గుండా వెళ్ళాడు, వెంటనే తనకు నచ్చిన ఒక పెద్ద గోధుమ మొక్కను చూశాడు, కానీ ముందు ముందు ఇంకా మంచివి ఉండవచ్చేమోనని అనుకున్నాడు. ముందుకెళ్ళగా అతను ఇంకొక పెద్ద మొక్కను చూశాడు, కానీ ఇంకా పెద్దది, ఇంకా మంచిది ముందు ముందు ఉండవచ్చని మళ్లీ అనుకున్నాడు. సగానికి పైగా పొలం దాటినప్పుడు, అతను ఇప్పుడు ఇక్కడున్న గోధుమ మొక్కలు మొదట చూసిన వాటి కంటే పెద్దవిగా లేవని, ఇంకా మంచిదాన్ని వెతకడంలో అతను మొదట చూసిన ఉత్తమమైన వాటిని కోల్పోయాడని గ్రహించడం ప్రారంభించాడు. దానివల్ల, అతను ఉత్తచేతులతో తిరిగి వెళ్ళవలసివచ్చింది. ఉత్తమమైన గోధుమ మొక్కలను వదిలేసినందుకు తనను తాను క్షమించుకోలేకపోయాడు. వెనక్కితిరిగి వెళ్లి తాతయ్యకు జరిగినదంతా వివరించాడు. తాతయ్య ఇలా అన్నాడు, " ఇంకా మంచిదాని కోసం వెతుకుతూ నువ్వు అత్యుత్తమమైనదాన్ని వదిలివేసావు. దానిని కోల్పోయావని గ్రహించినా, తిరిగి వెనక్కి వెళ్ళలేకపోయావు. ప్రేమలో పడి, తమ జీవితంలో పొందగలిగే అత్యుత్తమ వ్యక్తిని పోగొట్టుకున్న వ్యక్తులు కూడా తరచూ చేసే తప్పు అదే". ఆ కుర్రాడు కాసేపు ఆలోచనలో పడ్డాడు, "అలాంటప్పుడు, ప్రేమించటంలో అర్థం ఏమిటి? ఎవరూ ప్రేమలో పడకూడదు, కాదా?" అన్నాడు. దానికి తాతయ్య ఇలా బదులిచ్చారు, "లేదు నాయనా, అది సరైన పరిష్కారం కాదు. నిజంగా అటువంటివారిని కనుగొంటే ఖచ్చితంగా ఎవరైనా ప్రేమలో పడచ్చు. కానీ, ఒకసారి నిజంగా ప్రేమిస్తే, నీ కోపం, అహం కారణంగా, లేదా ఇతరులతో పోల్చడం ద్వారా ఆ వ్యక్తిని ఎప్పటికీ వదులుకోకూడదు, దూరం చేసుకోకూడదు." "హ్మ్!" ఆ అబ్బాయికి తన తాతగారి ఉద్దేశం అర్థమైంది. అప్పుడు అతను తన ప్రశ్నలోని రెండో భాగాన్ని గుర్తు చేసుకుంటూ: "అయితే, ప్రేమించిన వ్యక్తిని కాకుండా మరొకరిని ఎలా వివాహం చేసుకుంటారు?" అనడిగాడు. తాతయ్య, "దీనికి కూడా ఈ పొలాలు మళ్ళీ సమాధానం ఇస్తాయి. మొక్కజొన్న పొలానికి వెళ్లి అతిపెద్ద మొక్కజొన్న కాడను ఎంచుకుని రా. కానీ నియమం ముందులాగానే, వాటిని నువ్వు ఒక్కసారి మాత్రమే చూడవచ్చు, నడచిన దారిలో మళ్ళీ వెనక్కి రాకూడదు. కుర్రవాడు ఈ సారి మొక్కజొన్న పొలానికి వెళ్లాడు, ఇంతకుముందు చేసిన తప్పు మళ్ళీ చేయకుండా జాగ్రత్తపడ్డాడు. అతను పొలం మధ్యలోకి చేరుకోగానే, అతనికి నచ్చిన ఒక మధ్య తరహా మొక్కజొన్న కాడను ఎంచుకుని, తాతయ్య వద్దకు తిరిగి వెళ్లి, దానిని ఎలా ఎంపిక చేసుకున్నాడో వివరించాడు. అది విని తాతయ్య, "ఈసారి నువ్వు ఖాళీ చేతులతో రాలేదు. చక్కని కాడ కోసం వెతికావు, నువ్వు చూసినవాటిల్లో ఇది ఉత్తమమైనదని నువ్వు విశ్వసించావు. పెళ్లికి కూడా ఇలాగే అందరూ ఎంపిక చేసుకుంటారు", అన్నాడు. కుర్రవాడు అర్థమైనట్లుగా నవ్వాడు. కానీ తాతయ్య వివాహం గురించిన తన ఉత్తమ అంశాన్ని చివరికి చెప్తూ ఇలా అన్నాడు, "నాయనా, నీవు మొదట ప్రేమలో పడిన వ్యక్తిని వివాహం చేసుకున్నా, లేదా ఎవరినైనా వివాహం చేసుకోవాలని ఎంచుకుని, ఆ తర్వాత ప్రేమించినా, ఆ వివాహంలో ప్రేమ ఉండటమే ముఖ్యమైన విషయం. నీకై నువ్వు నిబద్ధతతో, నిజాయితీగా ఉన్నంత కాలం, ఈ రెండు ఎంపికలలో దేనితోనూ తప్పు చేయలేవు. ఆపై, నీ హృదయాన్ని తెరిచి, సంపూర్ణమైన ప్రేమను దానిలో నింపు."మనలని దివ్య ప్రకాశానికి మూలంగా సూచించే – ప్రపంచంలోని ప్రేమ, జీవిత సౌందర్యం, పరిపూర్ణత యొక్క విత్తనం అన్నీ మన హృదయాలలోనే ఉన్నాయి.

**దాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**

# కోలాహలంగా జిల్లా స్థాయి యువ యువజనోత్సవాలు







**కర్నూలు పెన్ పవర్ అక్టోబర్ 22 :** జిల్లా యువజన సంక్షేమశాఖ సెట్కూరు ఆధ్వర్యంలో రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల, కర్నూలు లో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు యువజనోత్సవాలు ఘనంగా జరపడమైనది. కర్నూలు జిల్లా స్థాయి యువజనోత్సవాలకు పాణ్యం నియోజక వర్గశాసన సభ్యులు గౌరు చరితా రెడ్డీ, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి హాజరయ్యారు. అతిథులు, జిల్లా అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరు చరితా రెడ్డీ గారు మాట్లాడుతూ స్త్రీలు ప్రతి రంగంలో సత్తా చాటుతున్నారని కాబట్టి ఇక్కడ కి వచ్చిన అమ్మాయిలు అన్ని అంశాలలో పాల్గొని విజేతలుగా నిలవాలని కోరారు. యువత లోని సృజనత్మాకత, ప్రతిభ వెలికి తీయడానికి ఈ పోటీలు ఉపయోగ పాడుతాయాన్నారు. కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ యువతలో స్ఫూర్తి నింపేందుకు యువజన ఉత్సవాలు చాలా బాగా ఉపయోగపడతాయని సాంస్కృతిక వైభవాన్ని పెంచుతాయని అన్నారు. అమ్మాయిలు అధిక సంఖ్య లో పాల్గొనడం అభినందనీయమన్నారు. సెట్కూరు సీఈఓ డా. కె. వేణు గోపాల్ మాట్లాడుతూ ఈ జిల్లా యువజనోత్సవాలలో వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, పోటీలు,ఇన్నోవేషన్ - సైన్స్ మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లా స్థాయి మొదటి స్థానంలో నిలిచిన విజేతలు రాష్ట్ర స్థాయి లో పాల్గొంటారని, రాష్ట్ర స్థాయి విజేతలు జనవరి 12 వ తేది న్యూ ఢిల్లీ లో జరుగు జాతీయ స్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటారని తెలిపారు. ఇందుకు సహకారం అందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ గారికి రవీంద్ర కళాశాల ల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మొదటి బహుమతి పొందిన విజేతలు ఇన్నోవేషన్-సైన్స్ మేళాలో లిజి.పుల్లయ్య కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ టీం జానపద నృత్యం గ్రూపులో మల్లికా గ్రూప్, డా.బి. ఆర్. అంబేద్కర్ గురుకులం, దిన్నదేవరపాడు జానపద గీతం గ్రూపులో నమిత గ్రూప్, జి.పుల్లా రెడ్డీ ఇంజనీరింగ్ కాలేజీ పెయింటింగ్ లో జి.కార్తికేయ, సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల పోయెట్రీ లో షైక్ నూర్ జహాన్, ఉస్మానియా మహిళా కాలేజీ డిక్లమేషన్ లో టి.కావ్యశ్రీ, లక్ష్మి శ్రీనివాస కాలేజీ అఫ్ ఎడ్యుకేషన్ స్టోరీ రైటింగ్ లో వి.పూజిత, జి. పుల్లయ్య కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ గెలుపొందారులి విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు మరియు పాల్గొన్న కళాకారులకు, ప్రశంసాపత్రాలు అందజేయడమైనది. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యా శాఖాధికారి శ్యామ్యూల్ పాల్, జిల్లా ఇంటర్ మీడియట్ బోర్డు రీజియనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ లాలెప్ప జిల్లా పరిషత్ సీఈఓ నాసరా రెడ్డీ, జిల్లా టూరిజం అధికారి లక్ష్మినారాయణ,జిల్లా ఉపాధి కల్పనాధికారి దీప్తి,రవీంద్ర ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ శ్రీ మోహన్ కుమార్ దాదాపు జిల్లా నలుమూలల నుంచి వివిధ కళాశాల నుండి 1000 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

# జనవాణి వేదికగా ప్రజలకు న్యాయం





సాధిఖానా లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 22 :**దక్షిణ నియోజకవర్గం 39వ వార్డు సాధిఖానా వద్ద ఈరోజు నిర్వహించిన జనవాణి (పబ్లిక్ గ్రీవెన్స్) కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ప్రజల సమస్యల ను నేరుగా వినటానికి, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టేందుకు ఈ కార్యక్రమం వేదికైంది. స్థానిక కార్పొరేటర్ సాదిక్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్య లో ప్రజలు హాజరయ్యారు. ప్రజలు తమ సమస్యలను, వినతులను ఎమ్మెల్యేకు సమ ర్పించగా, కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించబడ్డాయి. పరిష్కారం అవసరమైన ఇతర అంశాలపై సంబంధిత అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ అన్నారు గత ప్రభుత్వ కాలంలో ప్రజలు ఎన్నో కష్టాలు అనుభవించారు. కానీ ఇప్పుడు మా కూటమి ప్రభుత్వం ప్రజల సమ స్యలను నేరుగా వినిపించి, వాటి పరిష్కారానికి కట్టుబడి ఉంది. ప్రజల వద్దకు వెళ్లి వారి సమ స్యలను తెలుసు కోవడం ఎమ్మెల్యేగా నాకు సంతోషాన్ని ఇస్తోంది. ప్రజల సంక్షేమమే మా ధ్యేయం" అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజా సంక్షేమం ప్రధాన ప్రాధా న్యంగా కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. "ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పాలనను సజావుగా కొనసాగించేందుకు కృషి చేస్తాం అని ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీమతి కొల్లి సింహాచలం, వివిధ విభాగాల అధికారులు, కార్పొరేటర్లు, సీనియర్ నాయ కులు, జీవీఎంసీ సిబ్బంది, రెవెన్యూ, పోలీస్, ఎలక్ట్రికల్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రింతాడ రోడ్డు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన వైసీపీ నాయకులు





**బాధిత కుటుంబానికి మద్దతుగా పార్టీ**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ గ్రామం మాలివీధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై బాధను వ్యక్తం చేస్తూ, గాయపడినవారిని పరామర్శించేందుకు జీకే వీధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్ వైసిపి నాయకులతో కలిసి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదంలో కిల్లో తులసమ్మ ప్రాణాలు కోల్పోయిన విషయం చాలా విషాదకరమని ఆయన తెలిపారు. బాధిత కుటుంబానికి పార్టీ తరపున అన్ని విధాలుగా మద్దతుగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాయపడిన వారికి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరామర్శ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు. వారిలో రింతాడా ఉప సర్పంచ్ మడపాల సోమేశ్ కుమార్,రింతాడా సూపర్ సర్పంచ్ బొబ్బిలి వెంకటరావు,వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు,ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, వైసీపీ నాయకులు పాతూను లక్ష్మణ్,అరడ సత్తి బాబు,సీందేరి కర్రయ్య, కాకరి కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## జి.మాడుగుల గ్రామంలో భారీ అంబలం పూజ





**పెన్ పవర్ జి. మాడుగుల అల్లూరిసీతారామరాజు జిల్లా అక్టోబర్ (22)** జి.మాడుగుల గ్రామంలో శ్రీ హరి హరి పుత్ర అయ్యప్ప పీఠకం స్వామిలా ఆధ్వర్యంలో భారీ అంబలం పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం కు అల్లూరి జిల్లా లో ఉన్నటువంటి వివిధ మండల పీఠలా నుంచి స్వామిలు తరలివచ్చారు. చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొని అంబలం పూజ వీక్షించారు.

## ఇసుక కొండపై శ్రీ సత్యనారాయణ వ్రతం

**ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతుల భక్తి ప్రదర్శన**





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 22 :**దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు ఇసుక కొండపై వేంచేసిన శ్రీ శ్రీ శ్రీ రమా సహిత శ్రీ సత్యనారా యణ స్వామి వారి వ్రత పూజా కార్యక్రమంలో భక్తిపూర్వకంగా పాల్గొన్నారు. గణపతి పూజతో ప్రారంభమైన ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అర్చకులు వైదిక మంత్రోచ్చరణల మధ్య వ్రత క్రతువును ఘనంగా నిర్వహించారు. స్వామివా రి వ్రతం ప్రాధాన్యత, దాని పావనత గురించి అర్చకులు వివరిస్తూ, పురాణాల్లోని ముఖ్య మైన కథలను పాల్గొన్న భక్తులకు వివరించారు. తరువాత ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు ఆలయ గర్భాలయంలో రమాదేవి సమేత సత్యనారాయణ స్వామి వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఈవో, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను దంపతులకు అందజేశారు.

ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్లు, కూటమి నాయకులు, భక్తజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## విద్యుత్ కార్మికులను సంస్థల్లో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి

- నవంబర్ 20 వ తేదీన చలో రాజధాని జయప్రదం చేయండి.
- సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 22.** విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలు విలీనం చేసి రెగ్యులర్ చేయాలని మండల కేంద్రంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో జిల్లా డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ అధికారి వేణుగోపాల్ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించినట్లు సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు, గిరిజన సంఘ మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ..విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల్ని సంస్థల్లో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులు అందరికీ ఒకే క్యాడర్ ఒకే వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న నాన్ రెగ్యులర్ ఉద్యోగులందరిని అన్లిమిటెడ్ వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. కోటి రూపాయలు ఇన్సూరెన్స్ తక్షణమే కల్పించలాని, విద్యుత్ కార్మికులకు రిటర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు ఇవ్వాలని, జేఎల్ ఎం- గ్రేట్ 2 ఉద్యోగులకి ఏపీ ఎస్సీబీ సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలన్నారు. జెన్కో ట్రాన్స్కో డిస్కంలో ప్రైవేటీకరణ విధానాలు తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ బి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 13 వ వార్డులో మెప్మా ఆధ్వర్యంలో సఖి సురక్ష

- ఉచిత వైద్య పరీక్షలకు తరలివచ్చిన మహిళలు





**విశాఖ తూర్పు పెన్ పవర్ విశాఖపట్నం 22:**జీవీఎంసీ జోన్ 2 పరిధి 13వ వార్డు ఆరిలోవ కాలనీ లాస్ట్ బస్టాప్ దగ్గర గల జీవీఎంసీ కళ్యాణమండపంలో మెప్మా ఆధ్వర్యంలో సఖి సురక్ష మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు. వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సఖి సురక్ష కార్యక్రమం ద్వారా మహిళలకు దీర్ఘకాలిక వ్యాధులు రక్తపోటు మధుమేహం థైరాయిడ్ కొలెస్ట్రాల్ గుండు జబ్బులు ప్రమాదం రక్తహీనత మహిళలు ప్రత్యేక క్యాన్సర్లు (రొమ్ము గర్భాశయం నోటి క్యాన్సర్లు ముందస్తు గుర్తింపు), పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. సుమారు 300 మంది మహిళలు వైద్య ఉచిత వైద్య పరీక్షలను ఉపయోగించుకున్నారు

ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీరామ్.సిఓ అప్పలకొండ. మెప్మా వైద్య సిబ్బంది.వార్డు ఆర్పీలు,కూటమి నాయకులు పోత్రకొండధర్మారావు,సత్యం ఒమ్మి అప్పలరాజు, బుడుమూరి గోవింద్, ఏడువాక సన్యాసిరావు, జనసేన పార్టీ అధ్యక్షులు నీలి పైడిరాజు, బిజెపి నాయకులు వడ్డీ నాగరాజు.బాలస్వామి సురేష్.మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి,వడిసెల శ్రీను, జక్కన్న,కొండల రాజు, ఆనందరావు,భైరవుడు, వెంకటేష్ శ్రీను ప్రసాద్, పైడ్రాజు,పీరుబాబు,గణపతి, దాలినాయుడు,అప్పారావు, పుష్ప,లక్ష్మీ,దేవి,వార్డు అర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై గోదాము ఇంచార్జిగా వెంగడ రవికుమార్ బాధ్యతలు

- ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళతానన్నా ఇంచార్జ్ రవికుమార్.
- ముంచంగిపుట్టు తహసిల్దార్ శంకర్రావు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 22.**మండల సివిల్ సప్లై గోదాము ఇంచార్జిగా వెంగడ రవికుమార్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ శంకర్ రావు మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో జిసిసీ గోదాము ఇంచార్జిగా ఉన్న రామమూర్తి నుండి రెవిన్యూ శాఖ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వెంగడ రవికుమార్ కు సివిల్ సప్లై గోదాము ఇన్చార్జిగా పదవి బాధ్యతలు తీసుకున్నారని ఆయన అన్నారు. ఎట్టి పరిస్థితులలో నిత్యవసర సరుకులు ప్రతినెల 15వ తేదీ లోపు ప్రతి ఒక్కరికి నిర్లక్ష్యం లేకుండా అందజేయాలని ఆయన అన్నారు. అనంతరం నూతన సివిల్ సప్లై గోదాము ఇంచార్జి రవికుమార్ మాట్లాడుతూ.. గతంలో పెందుర్తిలో సివిల్ సప్లై ఇన్చార్జి గోదాముగా చేసిన అనుభవం ఉందని, ఎక్కడ ఇటువంటి అవకతవకలు చోటు లేకుండా ప్రతి రేషన్ లబ్ధిదారులకు ప్రతి నెల అందవలసిన సరుకులను అందే విధంగా ప్రత్యేక చొరవ తీసు కుంటానన్నారు. ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ, టిడిపి నేతలు జి రామ్మూర్తి, కే బలరాం, ఏ తిరుపతిరావు, వైసీపీ నేతలు నానిబాబు, వి సుభాష్ చంద్ర, సిహెచ్ పాపారావు, బిజెపి నాయకులు వి లక్ష్మణరావు, కే సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి సింహాచలం, వీఆర్వో సిహెచ్ రమేష్, సేల్స్ మెన్లు హనుమంతరావు, ప్రసాద్, జిసిసి సిబ్బంది, రెవిన్యూ శాఖ, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ ఏరియా ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య కార్మికులు సమ్మె

- అరకొర జీతంలో కోత
- సిఐటియు జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్యపడాల్



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 22:-**చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేసే వరకు సమ్మె ఆగదని సిఐటియు జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ ఆసుపత్రి యాజమాన్యాలకు కాంట్రాక్టర్ హెచ్చరించారు, గత 20 రోజుల క్రితం సంబంధిత ప్రాంతీయ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ద్వారా వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ కనీసం సమస్య పరిష్కారం ముందుకు రాలేదని మండపడ్డారు, గతం లేని పరిస్థితుల్లోనే సమ్మెకు దిగడం జరిగిందని తెలియజేశారు, ధరలు ఆకాశాన్ని అంటుతున్న ఇచ్చే జీతాల్లో భారీ కోత విధిస్తున్నారని 2024 అక్టోబర్లో పెరిగిన రేట్లు ప్రకారం కనీసం 18,600 ఇవ్వాలని అయినా 11000 మాత్రమే ఇస్తున్నారని మంటపడ్డారు రోజు ఏ పని చేయాలో నేటి వరకు క్యాలెండర్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు,డి. రామారావు, డి.ఈశ్వరావు, డి, గిరిబాబు,గిరి, రాములమ్మ. గున్నమ్మ,గంగమ్మ, సింహచలం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ లో తగ్గిన పాస్ మార్కులు



**విజయవాడ అక్టోబరు 22, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈసాకి కాస్త ముందుగానే నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చ ఏడాది ఫిబ్రవరి 23వ తేదీ నుంచి ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు మొదలవనున్నాయి. మరోవైపు ఇంటర్ పరీక్షల ఫీజు గడువు అక్టోబర్ 22వ తేదీతో ముగియనుంది. ఆ తర్వాత రూ.1,000 ఆలస్య రుసుముతో అక్టోబర్ 30 వరకు ఫీజు చెల్లింపుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవల తెలపింది. థియరీ పేపర్లకు రూ.600, ప్రాక్టికల్స్‌కు రూ.275, బ్రిడ్జికోర్సు సబ్జెక్టుకు రూ.165 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అయితే 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ విద్యార్థుల పాస్ పర్సంటేజీ, పాస్ మార్కుల విధానంలోనూ కీలక మార్పులు రానున్నాయి. ఈ మేరకు తాజాగా ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం ఇంటర్ జాగ్రఫీ పేపర్ మార్కుల విధానంలో గతంలో మాదిరి 35 శాతం మార్కులు రావల్సిన అవసరం లేదు. ఇకపై కనీసం 30 మార్కులు వచ్చినా ఉత్తీర్ణత పొందినట్లుగానే పరిగణిస్తారు.2025-26 విద్యా సంవత్సరంలో ఫస్ట్ ఇయర్ రెగ్యులర్ విద్యార్థులకు జాగ్రఫీ ప్రశ్నపత్రం 75 మార్కులకు ఉంటుంది. దీన్ని 85 మార్కులకు చేశారు. కొత్త మార్పులతో జాగ్రఫీని ఎలెక్టివ్ (ఛాయిస్) సబ్జెక్టుగా పరిగణిస్తారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రంతో సమానంగా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. అంటే జాగ్రఫీ ప్రాక్టికల్ పరీక్షలను 50 మార్కులకు బదులు 30 మార్కులకు నిర్వహిస్తారు. ఈ ప్రాక్టికల్ పరీక్షలో కనీసం 35 శాతం అంటే 11 మార్కులు రావాల్సి ఉంటుంది. దీన్ని 30%కి తగ్గించడంతో 9 మార్కులు వస్తే ఉత్తీర్ణత పొందినట్లుగా పరిగణిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో రెగ్యులర్ అభ్యర్థులుగా ప్రవేశం పొందిన ఇంటర్ విద్యార్థులకు మాత్రమే ఇది వర్తిస్తుం

## మూడేళ్ల ముందు నుంచే ప్రచారం

**విజయవాడ, అక్టోబరు 22, పెన్ పవర్:** ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల టైమ్ ఉంది. కానీ రేపో మాపో ఎలక్షన్ అన్నట్లుగా..సీఎం చంద్రబాబు అప్పుడే ప్రచారం స్టార్ట్ చేశారు. ఎక్కడికి వెళ్లినా మీ ఓటు మాకేనని అభ్యర్థిస్తున్నారు. ప్రతీ అంశంలో ప్లస్‌లు, మైనస్‌లు బేరీజు వేసుకుని మరీ ముందుకెళ్తున్నారు. కూటమిలో గ్యాప్ రాకుండా..ప్రజల్లో ప్రభుత్వంపై బ్యాడ్ నేమ్ రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే..ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు.రేపే నోటిఫికేషన్. పది రోజుల్లో ఎలక్షన్స్. ఈ ఎన్నికలు చాలా కీలకం అన్నట్లుగా ఉంది ఏపీ రాజకీయం. ఇష్యూ ఏదైనా..టాపిక్ మరేదైనా అధికార, విపక్షాలు ప్రతీదాన్ని అడ్వాంటేజ్‌గా మల్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు పొలిటికల్ స్టెప్పులు ఆసక్తికరంగా మారాయి. కూటమిగా అధికారంలోకి వచ్చి 15 నెలలు అయిందో లేదో..అప్పుడే రాబోయే ఎన్నికల కసరత్తును స్పీడప్ చేశారు.ఏపీలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు 2029 మేలో జరుగుతాయి. అప్పటివరకు పాలన చూసుకుంటూ నెట్టుకురావొచ్చు. కానీ నాలుగోసారి సీఎంగా బాబు ప్రమాణం చేసిన మరుసటి రోజు నుంచే..రేపటి కోసం ఫ్యూచర్ ప్లాన్ నడుస్తూనే ఉంది. రేపే ఎన్నికలు ఉన్నాయా అన్నట్లుగా..కార్యక్రమాలు..కూటమి ప్రభుత్వ పాలన..సంక్షేమ పథకాలు..ఇలా అన్నీ బ్యాలెన్స్ చేస్తున్నారు. ఎక్కడికెళ్లినా కూటమికి వెన్నుదన్నుగా ఉండాలని ప్రజలను కోరుతున్నారు. మళ్లీ వైసీపీ వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఉదాహరణలతో మరీ చెబుతున్నారు. ఏ పథకం అయినా కార్యక్రమం అయినా జనం మధ్యనే చేస్తున్నారు.ఇక ఇప్పటికే సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్ అంటూ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసింది కూటమి. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి సీఎం చంద్రబాబే గ్రౌండ్‌లోకి దిగేందుకు రెడీ అవుతున్నారు. నవంబర్ నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తాను అని బాబు ప్రకటించేశారు. ప్రజల దగ్గరికే వెళ్లి పథకాల అమలుపై ఆరా తీయాలని..అలా అయితే ఏవైనా లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అప్పటి దాకా ప్రజల మధ్యనే ఉండేలా ప్రణాళిక రచిస్తున్నారట.పబ్లిక్ పల్స్‌ను పట్టుకోవడంలో చంద్రబాబు మార్క్ వేరే. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ. పైగా గ్రౌండ్ లెవల్‌లో ఏం జరుగుతుందో..జనం ఒపీనియన్ ఏంటో ఎప్పటికప్పుడు రిపోర్టులు తెప్పించుకుని స్టడీ చేయడం బాబుకు ముందు నుంచి అలవాటుగా ఉందట. ఎప్పటికప్పుడు సర్వేలు కూడా చేయించుకుంటూనే ఉన్నారు. వీటన్నింటికీ మించి ఫస్ట్ రిపోర్టులాగా..క్షేత్రస్థాయిలో పర్యటిస్తే..జనాల ఒపీనియన్ తెలుసుకోవచ్చని అనుకుంటున్నారట. ఇక 2029 ఎన్నికల్లో కూడా మొన్నటి లాగే..అద్భుతమైన విజయం సాధించాలంటే ఏమి చేయాలనేదానిపై గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. విపక్షం ఇంకా ఫీల్డ్‌లోకి దిగకముందే ఓ అడుగు ముందుకేసి పబ్లిక్‌కు దగ్గర కావొచ్చని ప్లాన్ వేస్తున్నారట చంద్రబాబు.అటు వైసీపీ కూడా ఇన్ హౌజ్ మీటింగ్‌లో బిజీగా ఉంది. ఘోర పరాజయం..నేతల జంపింగ్‌లు..లీడర్ల అరెస్టులు..ఆ తర్వాత లిక్కర్ స్కామ్ కేసు..ఇలా వరుస ఇష్యూలతో స్ట్రగుల్స్ ఫేస్ చేసిన వైసీపీకి..ఈ మధ్యే ప్రభుత్వాన్ని కార్నర్ చేసేందుకు రెండు పెద్ద ఇష్యూస్ తగిలాయి. నకిలీ మద్యం వ్యవహారం.. మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై..స్ట్రాంగ్ వాయిస్ వినిపించి..ప్రొటెస్టులు, విమర్శలు..అలిగేషన్స్‌తో..కూటమి సర్కార్‌పై కాస్త గట్టిగానే వాయిస్ రేజ్ చేసి జనం దృష్టిని ఆకట్టుకోలిగింది.ఇలా ఎప్పటికప్పుడు ఇష్యూ బేస్డ్‌గా జనంలోకి వెళ్తూ..ఎన్నికల వ్యూహ రచనలో కూడా జగన్ బిజీగా ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. మిర్చి, మామిడి రైతుల పక్షాన జగన్ పర్యటనలు చేసి చర్చకు తెరలేపారు. లేటెస్ట్‌గా మెడికల్ కాలేజీ అంశాన్ని వైసీపీ చాలా బలంగా జనాల్లోకి తీసుకెళ్లింది. వైసీపీ నేతల మెడికల్ కాలేజీల టూర్లతో పాటు..మాజీ సీఎం జగన్ నర్సీపట్నంలో పర్యటించిన మెడికల్ కాలేజీ పీపీపీ విధానంపై కూటమి సర్కార్ తీరును తప్పుబట్టారు.ఇక జిల్లాల పర్యటన చేస్తానని గతంలోనే ప్రకటించిన ఫ్యాన్ పార్టీ అధినేత..ముందుగా నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ లీడర్, క్యాడర్‌కు భరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. మరోసారి రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు కూడా జగన్ ప్లాన్ చేస్తున్నారని అంటున్నారు. అది ఎప్పుడు ఉంటుందో ఇప్పటికి క్లారిటీ లేదు. అయితే జిల్లాల టూర్ లేక పాదయాత్రకు సంబంధించి త్వరలో షెడ్యూల్ ఇచ్చి వైసీపీ కూడా ప్రజాక్షేత్రంలోకి దిగబోతోందట.అయితే ఫ్యాన్ పార్టీ ఇప్పటి నుంచే పబ్లిక్‌లోకి వెళ్లడమనేది అపోజిషన్ పార్టీగా వాళ్లకు తప్పదు. కానీ అధికారంలో ఉన్న కూటమి ఇప్పుడే అలర్ట్ అవడం.. క్షేత్రస్థాయి పర్యటనకు సీఎం చంద్రబాబు రెడీ అవుతుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది. మొత్తానికి ప్రభుత్వం మారి రెండేళ్లు కాకముందే ఏపీలో రాజకీయం రంజుగా మారేలా కనిపిస్తోంది.

## నక్వీకి వార్నింగ్...

**ముంబై, అక్టోబరు 22 పెన్ పవర్:** :పాకిస్తాన్ దేశమే కాదు.. అక్కడి పాలకులు కూడా దుర్మార్గులే. ఇది అనేక సందర్భాల్లో నిరూపితమైంది. ఇప్పుడు కూడా నిరూపితం అవుతోంది. చివరికి క్రికెట్ జట్టును పర్యవేక్షించే వ్యక్తులు కూడా దుర్మార్గంగానేవ్యవహరిస్తున్నారు. భారత్ మీద విషాన్ని కక్కుతున్నారు. ప్లేయర్లు మాత్రమే కాదు.. బోర్డును పర్యవేక్షించేవారు కూడా ఇలా వ్యవహరించడం పట్ల యావత్ క్రికెట్ ప్రపంచం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.ఇటీవల ఆసియా కప్‌జరిగింది. ఇందులో టీమిండియా ఫైనల్ మ్యాచ్లో పాకిస్తాన్ జట్టుపై అద్భుతమైన విజయం సాధించింది. ట్రోఫీ అందుకునే విషయంలో టీమిండియా నిరసన వ్యక్తం చేసింది. పహల్గాం దాడి, సరిహద్దు వద్ద ఉద్రిక్తతలువీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని టీమిండియా ఎసిసి చీఫ్, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మోసిన్ నక్వీ చేతుల మీదుగా ట్రోఫీ అందుకోవడానికి ఆసక్తిని ప్రదర్శించలేదు. టీమిండియా ప్లేయర్ల నిరసన నేపథ్యంలో ఎసిసి చీఫ్‌ఆసియా కప్, మెడల్స్ తన వెంట తీసుకొని పోయారు.నక్వీ వ్యవహరిస్తున్న తీరు పట్ల భారత క్రికెట్ మేనేజ్మెంట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆసియా కప్ ఫైనల్ జరిగిన రెండు రోజుల తర్వాత ఎసిసి ఎజిఎం సమావేశంలోతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాదు ఎసిసి చీఫ్ కు గట్టి హెచ్చరికలు పంపించింది. ట్రోఫీ సరైన విధానాల్లో పంపించాలని.. లేకపోతే పర్యవసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. కాదు అధికారిక ఈమెయిల్‌ద్వారా కూడా సందేశం పంపించింది. అయితే ఇప్పటివరకు ఏసీసీ చీఫ్ నుంచి ఎటువంటి ప్రత్యుత్తరం రాలేదు. దీంతో ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలికి తెలియజేస్తామని ఇప్పటికే భారత క్రికెట్‌యాజమాన్యం ప్రకటించింది. ట్రోఫీని తమ వద్దకు ఎలా రప్పించుకోవాలో తెలుసని.. ఎందుకు దశలవారీగా ముందుకు సాగుతామని భారత క్రికెట్ యాజమాన్య ప్రకటించింది.. అయితే ఎసిసి కార్యాలయంలో భారతజట్టుకు ట్రోఫీ అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని నక్వీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఎసిసి చీఫ్ గా మాత్రమే కాకుండా, నక్వీ పాకిస్తాన్ మంత్రిగా కూడా ఉన్నారు. దీంతో అతని చేతుల మీదుగా ఎట్టి పరిస్థితుల్లోట్రోఫీని తీసుకునే పరిస్థితి లేదని బీసీసీ స్పష్టం చేసింది. అయితే అంతర్జాతీయ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం ఆసియా కప్ దుబాయ్ లోని ఏసీసీ కార్యాలయంలోనే ఉందని తెలుస్తోంది. అయితే ఆ ట్రోఫీని తనఅనుమతి లేకుండా బయటికి తరలించకూడదని.. ఇతరులకు అప్పగించకూడదని నక్వీ ఆదేశాలు జారీ చేయడం విశేషం.

# అలజడి రేపుతున్న కొలికపూడి

**విజయవాడ అక్టోబరు 22, పెన్ పవర్:**
టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ మరోసారి అలజడి రేపారు. తిరువూరులో ఆయన మాట్లాడుతూ ఎంపీ కేశినేని చిన్నిపై తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఇద్దరి మధ్య ఉన్న విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. మరోవైపు కొలికపూడిపై టీడీపీ నేతలు ధ్వజమెత్తుతున్నారు. ప్రశాంతంగా ఉన్న తిరువూరులో కావాలనే కలకలం రేపుతున్నారని మండిపడుతున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని టార్గెట్ చేస్తూ కొలికపూడి తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ పదవులు అమ్ముకుంటూ అవినీతి పాల్పడుతున్నారని మండిపడ్డారు. గతంలో పార్టీ పదవులు ఇచ్చేందుకు క్షేత్రస్థాయిలో లీడర్లు తిరిగే వాళ్లని ఇప్పుడు ఎంపీ కార్యాలయంలోనే కూర్చొని పదవులు డబ్బులు ఇచ్చే వాళ్లకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. రేషన్ మాఫియా, ఇసుకు మాఫియా నడుపుతూ పార్టీ పదవులు అమ్ముకుంటున్నారని అన్నారు. ఎంపీ కార్యాలయంలోని మూల్పూరి కిశోర్ చేస్తున్న దందాతో పార్టీ నేతలకు అన్యాయం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ కార్యాలయం కేంద్రంగా సాగుతున్న దందాను అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు కొలికపూడి. ఈ నెల 24న రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు. తిరువురులో జరుగుతున్న పరిణామాలు వివరిద్దామని కార్యకర్తలకు సూచించారు. అయితే ఎంపీపై కొలికపూడి చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. దీంతో కొలికపూడిపై టీడీపీ నేతలు మండిపడుతున్నారు. ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో రాజకీయ అలజడి రేపుతున్నారని ఆగ్రహంతో ఉన్నారు. కొలికపూడి మద్యం దుకాణాల నుంచి నెల నెల వసూళ్లు చేస్తున్నారని, మట్టి మాఫీయను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగుల బదిలీల కోసం కూడా కొలికపూడి డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కూడా కొలికపూడి ఏదో రకంగా వార్తాల్లో ఉంటూ వస్తున్నారు. పార్టీలో తిరుగుబాటు చేస్తూ, ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ ఇప్పటికే అధిష్ఠానం వద్ద పలుమార్పులు క్లాస్‌లు కూడా తీసుకున్నారు. ఇప్పుడు మరో కొత్త వివాదంతో మరోసారి సంచలనంగా మారుతున్నారు. పలు మార్లు చంద్రబాబు, ఇతర నేతలు పిలిచి ఆయనకు హితబోధ చేశారు. కానీ ఆయనలో మార్పు కనిపించలేదు.

# నారాయణ... నారాయణ

**నెల్లూరు, అక్టోబరు 22, పెన్ పవర్:**
ఏపీ రాజకీయాల్లో పిఠాపురం నియోజకవర్గం ఎప్పుడూ హాట్ టాపిక్ గానే ఉంటుంది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను ఉద్దేశించి మంత్రి నారాయణ చేసినట్లుగా భావిస్తున్న 'జీరో' వ్యాఖ్యలు టీడీపీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. పవన్ కల్యాణ్ గెలుపు కోసం తన సీటును త్యాగం చేసిన వర్మకు, జనసైనికులు, కొందరు కూటమి నాయకుల నుంచి ఇప్పటికే అవమానాలు ఎదురవుతున్నాయి. తాజాగా మంత్రి నారాయణ వ్యాఖ్యలతో పిఠాపురం టీడీపీలో అసంతృప్తి తీవ్రస్థాయికి చేరింది.పిఠాపురం టీడీపీలో వర్మ బలమైన నేతగా గుర్తింపు పొందారు. గతంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన రికార్డు ఆయనకుంది. 2024 ఎన్నికల్లో కూటమి ఒప్పందంలో భాగంగా ఈ సీటు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేటాయించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలు, ముఖ్యంగా ఎమ్మెల్సీ పదవి హామీతో వర్మ తన సీటును త్యాగం చేశారు. పవన్ కల్యాణ్ విజయం కోసం ఆయన, ఆయన అనుచరులు క్రియాశీలకంగా పనిచేశారు. అయితే, ఎన్నికల ఫలితాల తర్వాత పిఠాపురంలో టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య సమన్వయం లోపించింది. ముఖ్యంగా వర్మకు, ఆయన అనుచరులకు జనసైనికుల నుంచి సరైన గౌరవం దక్కలేదనే ఆరోపణలు వచ్చాయి. జనసేన నేత, పవన్ సోదరుడు నాగబాబు వంటి నాయకులు సైతం పరోక్షంగా వర్మను ఉద్దేశించి సెటైర్లు వేయడం ఈ వివాదానికి ఆజ్యం పోసింది. అధిష్ఠానం ఆదేశాలకు కట్టుబడి వర్మ మౌనం వహించినప్పటికీ, ఆయన వర్గీయుల్లో అసహనం పెరిగింది., మంత్రి నారాయణ కొందరితో మాట్లాడినట్లుగా చెబుతున్న ఒక ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ ఆడియోలో, పిఠాపురంలో కూటమిలో జరుగుతున్న అంతర్గత విభేదాల గురించి ప్రస్తావిస్తూ%@% "వర్మ చాలా దూకుడు ఉన్న వ్యక్తి. పవన్ కల్యాణ్ గెలిచిన తర్వాత, మన పార్టీ నేత (వర్మ)తో వాళ్లకు (జనసైనికులకు) ఘర్షణ జరుగుతోంది. గత మూడు నాలుగు నెలల నుంచి అతన్ని (వర్మను) జీరో చేశాం" అన్నట్టుగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు వర్మకు తీవ్ర ఆగ్రహం తెప్పించాయి. తాను చంద్రబాబు, లోకేశ్‌ల ఆదేశాల మేరకే మౌనంగా ఉన్నానని, పార్టీ బలోపేతం కోసమే ఎటువంటి విమర్శలకూ సమాధానం చెప్పడం లేదని వర్మ స్పష్టం చేశారు. "ఎవడో కర్మ అంటే నాకేంటి, ఎవడో గడ్డిపరక అంటే నాకేంటి. వర్మ అంటే ఏమిటో పిఠాపురం ప్రజానీకానికి తెలుసు" అంటూ మంత్రి నారాయణపై పరోక్షంగా సెటైర్లు వేశారు. తాను టీడీపీలో పిల్లర్ లాంటి వాడినని కూడా స్పష్టం చేశారు.వివాదం పెద్దదై, కూటమిలో ప్రకంపనలు సృష్టించడంతో మంత్రి నారాయణ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. తన మాటలను వక్రీకరించారని, తాను పిఠాపురంలో టీడీపీ, జనసేన మధ్య ఉన్న విభేదాలను 'జీరో' చేశామని మాత్రమే చెప్పానని వివరణ ఇచ్చుకున్నారు. సోషల్ మీడియాలో కట్ అండ్ పేస్ట్ చేసి ప్రచారం చేశారని మండిపడ్డారు. ఈ అంశంపై విశాఖ పర్యటనలో ఉన్న మంత్రి నారాయణను వర్మ కలిసి చర్చించారు. ఈ భేటీ తర్వాత వర్మ మాట్లాడుతూ.. మంత్రి నారాయణపై వస్తున్న వార్తలు అసత్య ప్రచారాలని కొట్టిపారేశారు. పేటీఎం బ్యాచ్ చేసే అసత్య ప్రచారాలను నేను పట్టించుకోనని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన సమన్వయంతోనే పనిచేస్తున్నాయని, మంత్రి నారాయణ కాకినాడ జిల్లాలో వారధిగా పనిచేస్తున్నారని వర్మ ప్రకటించడం గమనార్హం.మొత్తంగా, మంత్రి నారాయణ వ్యాఖ్యలు కూటమిలోని వర్గపోరును ముఖ్యంగా టీడీపీ పరిస్థితిని మరోసారి బట్టబయలు చేశాయి. వర్మ త్యాగాన్ని కొందరు నాయకులు తేలికగా తీసుకుంటున్నారనే భావన టీడీపీ శ్రేణుల్లో బలపడింది. హైకమాండ్ జోక్యంతో ఈ వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినప్పటికీ, వర్మ విషయంలో అధిష్ఠానం హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవి, ఆయనకు దక్కాల్సిన గౌరవం లభించకపోతే పిఠాపురం టీడీపీలో అసంతృప్తి రాజుకునే ప్రమాదం లేకపోలేదు. ఈ పరిణామాలు కూటమి సమన్వయానికి సవాల్‌గా నిలుస్తున్నాయి.

# చెత్తతో కరెంట్ తయారీ

**తిరుపతి, అక్టోబరు 22, పెన్ పవర్:**
తిరుపతిలో చెత్తతో కరెంటు తయారు చేసే ప్లాంట్ మళ్లీ మొదలైంది! 2016లో ఆగిపోయిన ఈ ప్రాజెక్టును ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ముందుకు తెచ్చింది. 33 ఎకరాల్లో 12 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు మంత్రి ఆదేశాలతో కసరత్తు చేస్తున్నారు. చెత్తను వేరు చేసి, మండించి, విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. దీనితో తిరుపతి చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటుకు మళ్లీ ప్రయత్నాలు మొదలయ్యాయి. 2016లో రూ.100 కోట్లతో 12 మెగావాట్ల సామర్థ్యంతో ఈ ప్లాంట్ పెట్టాలని అనుకున్నారు. అప్పట్లో జిందాల్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కూడా జరిగింది. కానీ స్థలం దొరక్క ఆగిపోయింది.. దీంతో ఆ ప్రాజెక్ట్ అక్కడితో ఆగిపోయింది. ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఈ ప్రాజెక్టును మళ్లీ ముందుకు తెచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి క్లస్టర్ పరిధిలో 33 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని జులైలో ఆదేశాలు ఇచ్చింది. పురపాలక శాఖ మంత్రి నారాయణ కూడా ఈ విషయంలో ఆలస్యం చేయొద్దని అధికారులకు సూచించారు. దీంతో అధికారులు ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్లాంట్ వస్తే తిరుపతిలో చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు.తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు చేస్తే.. ఈ ప్లాంట్‌లో, ముందుగా చెత్త బరువును తూకం వేస్తారు. ఆ తర్వాత, అందులోని లోహాలు, కరగని ప్లాస్టిక్, టైర్లు, గాజు వస్తువులు, భవనాల వ్యర్థాలు వంటి వాటిని వేరు చేస్తారు. మండేందుకు అనువైన చెత్తను ఒక నిల్వ కేంద్రంలో (స్టోరేజ్ పిట్) నింపుతారు. ఈ నిల్వ కేంద్రంలో ఏడు వేర్వేరు భాగాలు ఉంటాయి. ప్రతి రోజు ఒక భాగంలో చెత్తను నిల్వ



చేయడం ద్వారా, దానిలోని తడి శాతాన్ని తగ్గిస్తారు . ఎనిమిదో రోజున, ఆటోమేటిక్ క్రేన్ల సహాయంతో స్టోరేజ్ పిట్ నుంచి చెత్తను బాయిలర్‌లోకి పంపుతారు. బాయిలర్‌లో చెత్తను మండించడం వల్ల అందులోని నీరు ఆవిరిగా మారుతుంది. ఈ ఆవిరి శక్తిని ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. ఉత్పత్తి అయిన విద్యుత్తును బాయిలర్ పక్కనే ఉన్న స్విచ్ యార్డుకు పంపిస్తారు. అక్కడి నుంచి, ఈ విద్యుత్తును ఏపీఎస్పీడీసీఎల్ గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు.ఈ విధంగా, వ్యర్థాలను ఉపయోగకరమైన విద్యుత్తుగా మార్చే ప్రక్రియ జరుగుతుంది. ఈ పద్ధతి పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాలను తీర్చడంలో కూడా సహాయపడుతుంది. చెత్తను వేరు చేయడం, నిల్వ చేయడం, ఆపై మండించి విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. చెత్తను బాయిలర్‌లో కాల్చినప్పుడు, వెలువడే వాయువులను ఫ్లూగ్యాస్ క్లీనింగ్ పద్ధతిలో శుద్ధి చేస్తారు. ఈ ప్రక్రియలో స్లాక్డ్ లైమ్, యాక్టివేటెడ్ కార్బన్ వంటివి వాడతారు. శుద్ధి చేసిన వాయువులను 65 మీటర్ల ఎత్తులో ఉన్న పొగగొట్టం ద్వారా బయటకు వదులుతారు. చెత్తను కాల్చగా 14 శాతం ఫ్లైయాష్ మిగులుతుంది. ఈ ఫ్లైయాష్‌తో రోజుకు 7500 ఇటుకలు తయారు చేయవచ్చు. ఇలా చేయడం వల్ల వ్యర్థాల నిర్వహణతో పాటు, ఇటుకల తయారీకి అవసరమైన ముడిసరుకు కూడా లభిస్తుంది.కర్నూలు సభలో ఆసక్తికర సన్నివేశాలుతిరుపతి, చంద్రగిరి పరిసరాల్లో 12 మెగావాట్లతో ఈ పవర్ ప్లాంట్ ప్లాన్ చేస్తున్నారు. రోజుకు 600 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు అవసరం అవుతాయి. తిరుపతి నగరంలో పోగయ్యే చెత్త 227 మెట్రిక్ టన్నులు ఉంటుంది. ప్లాంటుకు రోజుకు 90 మెట్రిక్ టన్నుల చెత్త తరలిస్తారు.. మిగతాది తిరుపతి పరిసరాల నుంచి సేకరిస్తారు.ప్లాంటుకు రోజుకు 500 కేఎల్‌డీ నీళ్లు అవసరం అవుతాయి అంటున్నారు. మొత్తం మీద పవర్ ప్లాంట్ ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి.

# 300 ఇళ్లు... 350 సర్కార్ కొలువులు

**కడప అక్టోబరు 22, పెన్ పవర్:**
కడపలోని పెద్ద తండా గ్రామం జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది. 300 ఇళ్లున్న ఈ మారుమూల తండాలో.. ఒక్కరు ఇద్దరూ కాదు.. ఏకంగా 350 మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. కనీస సౌకర్యాలు లేని ప్రాంతం నుంచి వచ్చిన ఈ తండా వాసులు విద్య విలువను గుర్తించి కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగారు. పేదరికాన్ని జయించి, బాగా చదువుకుని ప్రభుత్వ కొలువులు సాధించారు. ఇళ్ల కన్నా.. ఎక్కువ సంఖ్యలో ఉద్యోగస్తులు ఉండటం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తోంది. కొన్నాళ్ల క్రితం వరకు కూడా ఊరికో ప్రభుత్వ ఉద్యోగి ఉంటే చాలా గొప్పగా భావించేవారు. అయితే ఇప్పుడు చాలా మంది యువత ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకుని ఆదిశగా కష్టపడుతున్నారు. కనుక ప్రతి గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే గ్రామం మాత్రం వీటన్నింటికి భిన్నం. ఇక్కడ మొత్తం ఇళ్ల సంఖ్య 300 అయితే ఉద్యోగాలు చేసే వారి సంఖ్య.. 350. వీరిలో ప్రభుత్వ ఉద్యోగులే అధికం. అవును మీరు విన్నది నిజమే. ఇక్కడి చాలా ఇళ్లలో తప్పనిసరిగా ఓ ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారు. కొన్ని ఇండ్లలో ఇద్దరు, ముగ్గురు కూడా ఉన్నారు. మరి ఇంత మంది ప్రభుత్వ కొలువులు సాధించారంటే ఇదేదో బాగా అభివృద్ధి చెందిన ప్రాంతం, పట్టణాలకు దగ్గరగా ఉన్న ప్రాంతం అనుకుంటే పొరపాటే.ఇదొక మారుమూల తండా. కనీస సౌకర్యాలకు ఆమడ దూరంలో ఉంది ఈ తండా. ఇక్కడ నుంచి కాలేజీకి వెళ్లాలంటే.. 50 కిలోమీటర్లు ప్రయాణించాలి. ఇంటికి దగ్గర్లోనే బడి ఉన్నా.. చదువుకోమంటే బద్ధకించే వారు ఎందరో ఉన్నారు. కానీ ఈ తండా వాసులు మాత్రం అలా కాదు. వారికి చదువు విలువ తెలుసు. అందుకే గ్రామంలోని చాలా మంది బాగా చదువుకుని ప్రభుత్వ కొలువు సాధించి.. ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. మరి ఇంతకు ఈ తండా ఎక్కడ ఉంది అంటే.... కంభంవారిపల్లి మండలంలోని జిల్లేళ్లమంద పంచాయతీ పరిధిలో ఉంది పెద్ద తండా. ఇది చుట్టు పక్కల గ్రామాలకు ఆదర్శరంగా నిలుస్తుంది. సుమారు 40 సంవత్సరాల క్రితం ఇక్కడ కనీస సౌకర్యాలు లేవు. వైద్యం, విద్య తండా వాసులకు అందని ద్రాక్ష. అలాంటి గ్రామం నేడు జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది. ఊళ్లో ఇక్కడ సుమారు 300 గడపలు ఉంటే.. ఉద్యోగులు సుమారు 350 మంది ఉన్నారు. అటవీ ప్రాంతం కావడంతో ఈ గ్రామస్తుల పూర్వీకులు.. కట్టెలు కొట్టి, అడవిని నమ్ముకొని జీవనం సాగించేవారుఅయితే తమలానే తమ పిల్లలు కష్టపడకూడదని భావించిన వారు.. పిల్లలను బాగా చదివించారు. పిల్లలు కూడా తల్లిదండ్రుల కష్టాన్నిఅర్థం చేసుకుని.. బాగా చదివారు. ఎక్కువ మంది పట్టణ ప్రాంతాల్లోని వసతి గృహాల్లో ఉంటూనే చదివి, ఉన్నత స్థాయికి ఎదిగారు. ప్రస్తుతం గ్రామంలో టీచర్లు, ప్రధానోపాధ్యాయులు, పోలీసులు, బ్యాంకు మేనేజర్లు, ఆర్టీసీ ఉద్యోగులు, టీటీడీ ఉద్యోగులు, వైద్యులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉన్నారు. వీరంతా నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారే కావడం విశేషం. పేదరికానికి భయపడకుండా బాగా చదవి.. మంచి ఉద్యోగం సాధించి.. ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.

## ఒకే టెస్టులో 10 వికెట్లు.. పాక్ స్పిన్నర్ ధాటికి బుమ్రాకు టెన్షన్ టెన్షన్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ లేటెస్ట్ టెస్ట్ ర్యాంకింగ్స్ లో పాకిస్థాన్ స్పిన్నర్ నోమన్ అలీ దూసుకొచ్చాడు. ప్రస్తుతం సౌతాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో అదగొడుతున్న ఈ పాక్ స్పిన్నర్.. బుధవారం (అక్టోబర్ 22) ప్రకటించిన ఐసీసీ టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్ లో రెండో స్థానానికి ఎగబాకాడు. ఈ సిరీస్ కు ముందు ఆరో స్థానంలో ఉన్న నోమన్ అలీ తొలి టెస్ట్ తర్వాత ఏకంగా నాలుగు స్థానాలు ఎగబాకి రెండో స్థానానికి చేరుకున్నాడు. లాహోర్ వేదికగా సౌతాఫ్రికాతో ముగిసిన తొలి టెస్టులో 10 వికెట్లు పడగొట్టిన నోమన్.. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తొలి ఇన్నింగ్స్ లో 6.. రెండో ఇన్నింగ్స్ లో 4 వికెట్లు పడగొట్టి సఫారీలను తన స్పిన్ ధాటికి కుదేలు చేశాడు.

టీమిండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. నోమన్ ఆలీకి ఇది కెరీర్ బెస్ట్ ర్యాంక్ కావడం విశేషం. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కంటే అలీ కేవలం 29 పాయింట్ల దూరంలో ఉన్నాడు. బుమ్రా ఖాతాలో 882 రేటింగ్ పాయింట్స్ ఉంటే.. నోమన్ అలీ ఖాతాలో 853 రేటింగ్ ఉన్నాయి. ప్రస్తుతం సౌతాఫ్రికాతో పాకిస్థాన్ రావల్పిండి వేదికగా రెండో టెస్ట్ ఆడుతోంది. ఈ మ్యాచ్ లో నోమన్ అలీ తొలి టెస్ట్ ప్రదర్శనను రిపీట్ చేస్తే బుమ్రాను అధిగమించే అవకాశం ఉంది. హెన్రీ, రబడా, కమ్మిన్స్, హేజాల్ వుడ్ వరుసగా మూడు, నాలుగు, ఐదు, ఆరు స్థానాల్లో నిలిచారు.

విండీస్ తో జరిగిన సిరీస్ లో తన స్పిన్ మ్యాజిక్ తో రాణించిన కుల్దీప్ యాదవ్ ఏడు ర్యాంక్ లు ఎగబాకి 14 వ స్థానానికి చేరుకున్నాడు. ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ 12 ర్యాంక్ లో ఉన్నాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్ విషయానికి వస్తే ఇంగ్లాండ్ స్టార్ ఆటగాడు జో రూట్ అగ్ర స్థానంలోనే కొనసాగుతున్నాడు. బ్రూక్, విలియంసన్, స్మిత్ వరుసగా రెండు, మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. విండీస్ తో సిరీస్ కు ముందు ఏడో స్థానంలో ఉన్న జైశ్వాల్.. ఐదో ర్యాంక్ కు చేరుకున్నాడు. ఆల్ రౌండర్ విభాగానికి వస్తే జడేజా ఎవరికి అందనంత దూరంలో అగ్ర స్థానంలో ఉన్నాడు. మెహదీ హసన్ మిరాజ్, స్టోక్స్, ముల్డర్, కమ్మిన్స్ వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు.

## అడిలైడ్‌లో ఆస్ట్రేలియా, ఇండియా రెండో వన్డే.. లైవ్ స్ట్రీమింగ్, టైమింగ్, స్క్వాడ్ వివరాలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** మూడు వన్డేల సిరీస్ లో భాగంగా ఇండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య గురువారం (అక్టోబర్ 23)రెండో వన్డే ప్రారంభం కానుంది. అడిలైడ్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ లో ఆతిధ్య ఆస్ట్రేలియా ఫేవరేట్ గా బరిలోకి దిగనుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో విజయం సాధించి ఊపు మీదున్న ఆస్ట్రేలియా రెండో వన్డేలోనూ గెలిచి సిరీస్ గెలవాలని భావిస్తోంది. మరోవైపు గిల్ కెప్టెన్సీలోని ఇండియా ఎలాగైనా రెండో వన్డేలో గెలిచి సిరీస్ సమం చేయాలనే పట్టుదలతో కనిపిస్తోంది. ఈ హై వోల్టేజ్ మ్యాచ్ కు రెండు జట్ల స్క్వాడ్, టైమింగ్, లైవ్ స్ట్రీమింగ్ వివరాలు ఇప్పుడు చూద్దాం..

**టైమింగ్, లైవ్ స్ట్రీమింగ్, టెలికాస్టింగ్ వివరాలు:**
భారత కాలమానం ప్రకారం ఇండియా, ఆస్ట్రేలియా మధ్య రెండో వన్డే ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుంది. టాస్ ఉదయం 8:30 గంటలకు వేస్తారు.

**లైవ్ టెలికాస్ట్:** స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్ మూడు వన్డేలను ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది

**లైవ్ స్ట్రీమింగ్:** జియో సినిమా యాప్, వెబ్‌సైట్ లో ప్రత్యక్ష ప్రసారం అందుబాటులో ఉంటుంది.

**రెండో వన్డేకు ఇండియా స్క్వాడ్:**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ధృవ్ జురెల్, యశస్వి జైస్వాల్, నితీష్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్, ప్రసిద్ కృష్ణ

**ఇండియాతో రెండో వన్డేకు ఆస్ట్రేలియా స్క్వాడ్:**
మిచెల్ మార్ష్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), మాట్ రెన్షా, కూపర్ కొన్నోలీ, మిచెల్ ఓవెన్, మిచెల్ స్టార్క్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ఆడమ్ జంపా, బెన్ ద్వార్షుయిస్, మార్నస్ లాబుస్చాగ్నే, జేవియర్ బార్ట్‌లెట్

**అడిలైడ్ ఓవల్ పిచ్ రిపోర్ట్:**
అడిలైడ్ ఓవల్‌లోని పిచ్ బ్యాటింగ్ కు స్వర్గధామం. పెర్త్ లో లాగ బౌన్సీ వికెట్ ఇక్కడ ఉండదు. వికెట్ ఫ్లాట్ గా ఉంటుంది. బ్యాటర్లు పరుగుల వరద పారించవచ్చు. అయితే ఈ పిచ్ స్పిన్నర్లకు బాగా అనుకూలించే అవకాశాలు ఉన్నట్టు రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఇండియాలో స్పిన్నర్లు ఈ మ్యాచ్ లో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకునే అవకాశాలు ఉన్నాయి.

## ఐసీసీ దగ్గరే తేల్చుకుంటం: ఆసియా కప్ టైటిల్ వివాదంపై BCCI కీలక నిర్ణయం




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా కప్ టైటిల్ వివాదంపై బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పంచాయతీని ఐసీసీ దగ్గరే తేల్చుకోవాలని డిసైడ్ అయ్యింది. 2025, డిసెంబర్ 4 నుంచి 7 వరకు దుబాయ్‌లో జరగనున్న ఐసీసీ బోర్డు సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తాలని బీసీసీఐ నిర్ణయించుకుంది. తన చేతుల మీదుగానే ఇండియా ఆసియా కప్ టైటిల్ తీసుకోవాలనే ఏసీసీ చీఫ్ మోహ్సిన్ నఖ్వీ ప్రతిపాదనను అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది.

వివాదం ఏంటంటే..? 2025 ఆసియా కప్ విజేతగా ఇండియా నిలిచిన విషయం తెలిసిందే. 2025, సెప్టెంబర్ 28న దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్?లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్?ను చిత్తు చేసి టీమిండియా విజేతగా అవతరించింది. అయితే.. పహల్గాం ఉగ్రదాడి నిరసనగా ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) చైర్మన్?గా ఉన్న పాకిస్తాన్ మంత్రి మోహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ తీసుకునేందుకు ఇండియా నిరాకరించింది. టోర్నీ విజేతగా నిలిచినప్పటికీ ఒట్టి చేతులతోనే దుబాయ్ నుంచి టీమిండియా ప్లేయర్స్ ఇండియా తిరిగొచ్చారు. దీంతో ఆసియా కప్ టైటిల్?ను తన వెంటే తీసుకెళ్లారు మోహ్సిన్ నఖ్వీ. ఈ క్రమంలో ఆసియా కప్ 2025 ట్రోఫీని వెంటనే భారత క్రికెట్ జట్టుకు అందించాలని డిమాండ్ చేస్తూ ఏసీసీ చీఫ్ మోహ్సిన్ నఖ్వీకి బీసీసీఐ మెయిల్ పంపింది. బీసీసీఐ మెయిల్?కు మోహ్సిన్ నఖ్వీ అంతే ఘాటుగా సమాధానమిచ్చాడు. ఆసియా కప్ ట్రోఫీని భారతదేశానికి అప్పగించడం కుదరదని తేల్చి చెప్పాడు. ట్రోఫీని ఇండియాకు పంపేది లేదని కుండబద్దలు కొట్టాడు. ఒకవేళ బీసీసీఐ ట్రోఫీ కావాలనుకుంటే.. దుబాయ్?లో ఒక ప్రజెంటేషన్ వేడుకను నిర్వహించి.. ఆ వేడుకలో తన చేతుల మీదుగా బీసీసీఐ అధికారి, ఒక టీమిండియా ప్లేయర్ ఆసియా కప్ టైటిల్ తీసుకోవచ్చని తెలిపాడు. అయితే.. నఖ్వీ ప్రతిపాదనను బీసీసీఐ అంగీకరించలేదు. ట్రోఫీ అప్పగింతకు సంబంధించి నఖ్వీ ప్రపోజల్?ను మేము అంగీకరించమని బీసీసీఐ అధికారి ఒకరు వెల్లడించారు. ఆసియా కప్ టైటిల్ వివాదాన్ని ఐసీసీ దగ్గరకు తీసుకెళ్తామని.. రాబోయే ఐసీసీ బోర్డు సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని ఆయన తెలిపారు.

## రిస్క్ చేయాలని డిసైడైన జాన్వీ కపూర్







ఎవరికైనా సక్సెస్, ఫెయిల్యూర్లు సహజం. అయితే సక్సెస్ ఎవరికైనా కిక్కిస్తే ఫెయిల్యూర్ మాత్రం చాలా డిజప్పాయింట్ చేస్తుంది. అయితే కొందరు మాత్రం ఫెయిల్యూర్ ను దృష్టిలో పెట్టుకుని, మళ్లీ అలాంటివి రాకుండా జాగ్రత్త పడితే, ఇంకొందరు మాత్రం ఫెయిల్యూర్ వచ్చినంత మాత్రాన దిగులు పడుతూ కూర్చుంటే ఎలా అని కెరీర్లో ముందుకెళ్తూ ఉంటారు. జాన్వీ కపూర్ ఇందులో ఆఖరి కోవలోకి వస్తుంది. అతిలోక సుందరి శ్రీదేవి కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ, తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్ గా జాన్వీ నుంచి వచ్చిన పరమ్ సుందరి, సన్నీ సంస్కారీ కీ తులసీ కుమారి సినిమాలు బాక్సాఫీస్ వద్ద అనుకున్న ఫలితాల్ని అందుకోలేకపోయాయి. అయినప్పటికీ జాన్వీ కృంగి పోలేదు.

**యాక్షన్ సినిమాకు ఓకే చెప్పిన జాన్వీ**

ఆ సినిమాలు ఫ్లాప్ అయినా జాన్వీ మాత్రం తర్వాతి సినిమాను లైన్ లో పెట్టి అందరికీ షాకిచ్చింది. టైగర్ ష్రాఫ్, లక్ష్య ప్రధాన పాత్రల్లో కరణ్ జోహార్ నిర్మాణంలో ఓ కొత్త యాక్షన్ డ్రామాకు జాన్వీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే జాన్వీ ఈ సినిమా ఒప్పుకోవడానికి కారణం.. తాను కేవలం రొమాంటిక్ సినిమాలు మాత్రమే కాదు, ఏ జానర్ సినిమాలైనా చేయగలనని నిరూపించుకోవాలనుకోవడం. రాజ్ మెహతా దర్శకత్వంలో రానున్న ఈ సినిమా యాక్షన్, రివెంజ్, ఇంటెన్స్ డ్రామాతో రూపొందనుందని వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాదు, ఈ మూవీలో జాన్వీకి చాలా స్ట్రాంగ్ రోల్ దక్కిందని, ఈ సినిమా ద్వారా తన ఎనర్జీ, ఎమోషన్, స్క్రీన్ ప్రెజెన్స్ ను మరింత బలంగా చూపించే అవకాశముందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఫ్యాన్స్ మాత్రం టైగర్ ష్రాఫ్, లక్ష్యతో జాన్వీ కెమిస్ట్రీ ఎలా ఉంటుందోనని డిస్కస్ చేసుకుంటున్నారు.

**ఛాలెంజింగ్ రోల్స్ పై ఫోకస్**

రెండు ఫ్లాపుల తర్వాత జాన్వీ ఇలాంటి అడుగు వేయడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఇలాంటి సినిమాలు ఎంచుకుని, ఫ్లాపులు తన కెరీర్ ను డిసైడ్ చేయలేవని జాన్వీ నిరూపించుకోవాలని చూస్తుంది. అంతేకాదు, నటిగా కూడా తనను ఛాలెంజ్ చేసే సినిమాలను ఎంచుకోవాలని డిసైడై, అలాంటి క్యారెక్టర్లపైనే జాన్వీ ఫోకస్ చేసి రిస్క్ చేయడానికి కూడా జాన్వీ రెడీ అయిందని బాలీవుడ్ మీడియా వర్గాలంటున్నాయి. ఈ సినిమా సక్సెస్ అయితే ఇప్పటివరకు ఉన్న జాన్వీ క్రేజ్ మరో లెవెల్ కు వెళ్లడం ఖాయం. ఎవరైనా వరుస ఫ్లాపులు వచ్చినప్పుడు సేఫ్ ప్రాజెక్టులను సెలెక్ట్ చేసుకుని హిట్ అందుకోవాలని చూస్తారని, కానీ జాన్వీ మాత్రం భిన్నంగా ఆలోచించి తన సత్తా ఏంటో చాటాలని కసిగా ఉందని, ఏ నటికైనా ఇలాంటి లక్షణమే ఉండాలని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com